# జనం రిపోర్టర్

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 141 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం - 07 - సెప్టెంబర్ - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## జగన్ వల్ల రాష్ట్రానికి ప్రమాదం..



జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు

జగన్ ఇంకా నెగిటివ్ యాటిట్యూడ్‌తో ముందుకు వెళుతున్నారంటూ విమర్శలు

భయపడవలసింది జగన్ కాదు, రాష్ట్ర ప్రజలు అని అన్నారు.

విజయవాడ వరదలపై జగన్మోహన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

విశాఖపట్నం, సెప్టెంబర్ 6: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... జగన్ ఇంకా నెగిటివ్ యాటిట్యూడ్‌తో ముందుకు వెళుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. జగన్ వల్ల రాష్ట్రానికి ప్రమాదం ఉంది కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ఆయన్ను ప్రజలు దూరం పెట్టారన్నారు. ఆయన ఎక్కడకు వెళ్తే అక్కడ రాష్ట్ర ప్రజలకు ప్రమాదం ఉందన్నారు. మిగతా..2లో

## భారత్‌కు మరో పతకం.. హైజంప్?లో స్వర్ణం

పతక రౌండ్‌లో 2.08 మీటర్లు ఎగసి రికార్డు బద్దలు కొట్టాడు.

హైజంప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారత పారా అథ్లెట్ గా నిలిచాడు.



## భాగ్యనగరంలో దంచికొడుతున్న భారీ వర్షం

భాగ్యనగరం హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం కురుస్తోంది.

ఎక్కడికక్కడ రోడ్లపై వరద పారుతుండడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది

హైదరాబాద్: ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో తడిసి ముద్దైన భాగ్యనగరం హైదరాబాద్‌లో మళ్లీ భారీ వర్షం కురుస్తోంది




# చంద్రబాబు, రేవంత్ కు పీఎం మోదీ బిగ్ రిలీఫ్ – భారీ సాయం..!!

- గత వారం రోజులుగా రెండు రాష్ట్రాల్లోనూ వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తాయి.
- తక్షణ సాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు.
- రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వరదల ప్రభావం...నష్టం పైన ప్రధాని మోదీకి లేఖ
- తెలంగాణలో దాదాపుగా రూ 5,400 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

భారీ వర్షాలతో నష్టపోయిన ఏపీ, తెలంగాణకు కేంద్రం మిగతా..2లో



# ఏపీ, తెలంగాణకు సాయం ప్రకటించిన కేంద్రం..

తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం

విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది.

రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల




న్యూఢిల్లీ: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి ప్రక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని

## సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్...

నిశితంగా బుడమేరు ప్రాంతం పరిశీలన




- ముఖ్యమంత్రి ఏరియల్ సర్వేలో నిశితంగా పరిశీలించారు
- కొల్లేరు చుట్టూ ఉన్న గ్రామాల స్థితిని ఏరియల్ విజిట్‌లో చూశారు.
- కుండపోత వర్షంలోనూ గండి పూడ్చివేత పనులను అధికారులు కొనసాగిస్తున్నారు.

అమరావతి, సెప్టెంబర్ 6: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## పార్టీ నీ నమ్ముకున్న వారికి తప్పకుండా ఫలితం దక్కుతుంది



నూతన బాధ్యతలో మీరు గొప్పగా రాణించాలని..

మూడేళ్ల క్రితం నాపై ఎంతో నమ్మకంతో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు

కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి

పార్టీ నీ నమ్ముకున్న వారికి తప్పకుండా ఫలితం దక్కుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# తిరుమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్

- తొమ్మిది రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.
- భక్తుల దర్శనానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక దర్శనాలను రద్దు
- దేశ వ్యాప్తంగా ఉన్న టీటీడీ సమాచార కేంద్రాల్లో శ్రీవారి లడ్డుని విక్రయించేలా చర్యలు




తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో శ్యామలారావు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల దర్శనానికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామన్నారు. భక్తులకు అవసరమైన సంఖ్యలో లడ్డూలు అందుబాటులో ఉంచామన్నారు. తిరుమలకు సాధారణ రోజులతో పోలిస్తే బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

### ఆధార్ కార్డుపై లడ్డుల విషయంలో..

తిరుమల దర్శనానికి వచ్చే భక్తులకు ఆధార్ కార్డు ద్వారా లడ్డులు విక్రయించడం ద్వారా లడ్డు నిల్వలు పెరిగాయని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. కొత్త విధానం అమలులోకి వచ్చిన తర్వాత 75 వేల లడ్డూలను మిగతా..2లో

## బెజవాడ వరద సహాయంపై కేంద్రం నిర్ణయం..



రాష్ట్ర ప్రజలు జగన్ ను చూస్తే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు

నాలుగు కొత్త విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి.

త్వరలోనే దేశంలో సీప్లేన్స్ ప్రవేశ పెడతామని వెల్లడించారు

అమరావతి: ఇంటర్ మినిస్టీరియల్ సర్వే రిపోర్ట్ తర్వాతే బెజవాడ వరదల సహాయంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

## అభివృద్ధి, శాంతిభద్రతలకు భరోసా..

### బీజేపీ జమ్మూకశ్మీర్ మేనిఫెస్టో విడుదల



అభివృద్ధి, భద్రత, ఆర్థిక వృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బీజేపీ స్పష్టం

"స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది.

కశ్మీర్ అభివృద్ధి భారత్ అభివృద్ధిలో భాగంగా ఉంటుంది.

జమ్మూ: జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు జమ్మూలో ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు.

## బెజవాడ వరద సహాయంపై కేంద్రం నిర్ణయం..

మొదటి పేజీ తరువాయి

తీసుకుంటుందన్నారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. వరదల ముంపుపై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన విమర్శలపై ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి సహకరించాల్సిన సమయంలో అసబద్ధమైన విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రజలు జగన్ ను చూస్తే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు రామ్మోహన్ నాయుడు. విశాఖ ఎయిర్ పోర్టులో డీజీ యాత్ర సేవలను ప్రారంభించిన ఆయన.. ఈ యాప్ ద్వారా విమాన ప్రయాణీకుల వ్యక్తిగత సమాచారానికి వచ్చిన ఇబ్బంది ఏమీ వుండదని, తమదే పూర్తి బాధ్యత అని చెప్పారు..

### హర్యానా బీజేపీలో అలకలు.. టికెట్ల నిరాకరణతో నేతల కంటతడి

ఇక, అక్టోబర్ 27వ తేదీ నుంచి విశాఖపట్నం నుంచి నాలుగు కొత్త విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. వీటిలో విశాఖ-విజయవాడ మధ్య ఒకటి వుండనుంది. ఇక, రాష్ట్రంలో కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణం కోసం వచ్చిన అభ్యర్థలను, ఫీజబులిటీ రిపోర్ట్, భూమి లభ్యత ఆధారంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. త్వరలోనే దేశంలో సీప్లేన్స్ ప్రవేశ పెడతామని వెల్లడించారు కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. కాగా, తెలుగు రాష్ట్రాల్లో వరద నష్టం అంచనా వేసేందుకు ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోంశాఖ ప్రకటించిన విషయం విదితమే.. తెలంగాణలో 26 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 2 వైమానికదళ హెలికాప్టర్లు.. ఏపీలో 26 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు 8 వైమానికదళ హెలికాప్టర్లు, 3 నౌకాదళ హెలికాప్టర్లు.. వరద సహాయక చర్యలో పాల్గొంటున్నాయని కేంద్ర హోంశాఖ..

## భారత్‌కు మరో పతకం.. హైజంప్?లో స్వర్ణం

మొదటి పేజీ తరువాయి

పారిస్ పారాలింపిక్స్‌లో శుక్రవారం జరిగిన పురుషుల హైజంప్ 64 ఫైనల్‌లో భారత పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్ దేశానికి స్వర్ణ పతకాన్ని అందించాడు. పొట్టి కాళ్లతో జన్మించిన ప్రవీణ్.. పతక రౌండ్‌లో 2.08 మీటర్లు ఎగసి రికార్డు బద్దలు కొట్టాడు. ఈ జంప్‌తో అతను సరికొత్త రికార్డును నెలకొల్పాడు.రెండవ, మూడవ స్థానాల్లో డెరెక్ లోసిడెంట్ (2.06 ఉజ్బెకిస్తాన్ టెముర్బెక్ గియాజోవ్ (2.03 ఉన్నారు. రాజ్ తరుణ్ ఇంట్లో నుంచి పారిపోయాడు.. శేఖర్ బాషాతో అదే గొడవ! ఈ పతకంతో ప్రస్తుతం జరుగుతున్న పారాలింపిక్స్‌లో భారత్‌కు ఆరు బంగారు పతకాలు, తొమ్మిది రజత పతకాలు, 11 కాంస్య పతకాలతో భారత్ పతకాల సంఖ్య 26కు చేరింది. కాగా.. టోక్యో 2020లో మొత్తం ఐదు స్వర్ణాలను సాధించగా.. పారాలింపిక్స్ గేమ్స్ ఈవెంట్‌లో ఇండియా ఆరు స్వర్ణ పతకాలు సాధించింది.

టీపీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్ నియామకం

ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన 21 ఏళ్ల ప్రవీణ్ మరియప్పన్.. తంగవేలు తర్వాత పారాలింపిక్స్‌లో పురుషుల హైజంప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారత పారా అథ్లెట్ గా నిలిచాడు. ఈ విజయంతో ప్రవీణ్ కుమార్ పారిస్‌లో పతకం సాధించిన మూడో భారతీయ హైజంపర్‌గా నిలిచాడు. ప్రవీణ్ కంటే ముందు.. శరద్ కుమార్ రజత పతకాన్ని గెలుచుకోగా, మరియప్పన్ పురుషుల 63 ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు.

## భాగ్యనగరంలో దంచికొడుతున్న భారీ వర్షం

మొదటి పేజీ తరువాయి

5 గంటల సమయంలో వాన ఆరంభమైంది. నగరవ్యాప్తంగా వర్షం పడుతోంది. నాంపల్లి, లక్డీకపూల్, మాసబ్ ట్యాంక్ ప్రాంతాల్లోనైతే కుండపోత వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహదీపట్నం, టోలిచౌకీ, షేక్‌పేట్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, హఫీజ్‌పేట్‌లలో కూడా వర్షం కురుస్తోంది. సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్‌లో వాతావరణం కాస్త పొడిగానే కనిపించింది. అయితే ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం ఎండగా ఉన్నప్పటికీ సాయంత్రానికి పరిస్థితి మొత్తం మారిపోయింది.

మళ్లీ మొదలైన ట్రాఫిక్ కష్టాలు

అనూహ్యంగా భారీ వర్షం పడుతుండడంతో మహానగరం హైదరాబాద్‌లో మళ్లీ ట్రాఫిక్ సమస్య మొదలైంది. ఎక్కడికక్కడ రోడ్లపై వరద పారుతుండడంతో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంది. మరోవైపు రేపు (శనివారం) వినాయక చవితి నేపథ్యంలో ఆ సందడి కూడా నగరంలో కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన పనులకు కూడా వర్షం ఆటంకంగా మారింది.

## తిరుమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి

టీటీడీ పరిధిలోని అనుబంధ దేవాలయాలకు పంపుతున్నామన్నారు. టీటీడీ పరిధిలోని ఆలయాలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న టీటీడీ సమాచార కేంద్రాల్లో శ్రీవారి లడ్డుని విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి కల్తీ నెయ్యి సప్లై చేసిన వారిని ఇప్పటికే బ్లాక్ లిస్ట్‌లో పెట్టామని ఈవో శ్యామలరావు తెలిపారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీకి సప్లై చేసే ముడి సరుకుల నాణ్యతని తనిఖీ చేసేందుకు సెన్సార్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సేంద్రియ బియ్యంతో శ్రీవారికి నివేదించే అన్నప్రసాదాలపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. భక్తుల ఫిర్యాదుల మేరకు ఆర్గానిక్ ప్రసాదాల తయారిని పరిశీలించేందుకు కమిటీ వేస్తున్నామన్నారు.

### నడకదారి భక్తులకు..

తిరుమల శ్రీవారి దర్శనానికి కాలినడకన వచ్చే భక్తులకు దివ్య దర్శనం టోకెన్ల విధానాన్ని త్వరలోనే పున:ప్రారంభిస్తామని ఈవో శ్యామలరావు తెలిపారు. కాలినడకన వచ్చే భక్తులు త్వరితగతిన దర్శనం చేసుకునేందుకు వీలుగా ఈ టోకెన్లను జారీ చేయనున్నారు. అక్టోబర్4న ధ్వజారోహణతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 8వ తేదీన గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహిస్తారు. ధ్వజరోహణ సందర్భంగా ధ్వజస్తంభంపై గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. వేద పండితులు మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకు చుడతారు. వీటి తయారీ కోసం టీటీడీ అటవీశాఖ 2 వారాల ముందునుంచే కసరత్తు చేస్తుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 8గంటలకు, రాత్రి 7 గంటలకు వాహన సేవలు ఉంటాయి.

## ఏపీ, తెలంగాణకు సాయం ప్రకటించిన కేంద్రం..

మొదటి పేజీ తరువాయి

కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ (శుక్రవారం) తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకుముందు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

## పార్టీ నీ నమ్ముకున్న వారికి తప్పకుండా ఫలితం దక్కుతుంది

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అధిష్టానం అధికారంగా తెలంగాణ పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ ని నియమిస్తూ.. నియామక ఉత్వర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఆసక్తికర ట్వీట్ పోస్ట్ చేశాడు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడుగా ఎంపికైన శ్రీ బి.మహేష్ కుమార్ గౌడ్ కు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలో మీరు గొప్పగా రాణించాలని.. కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరుకుంటున్నాను. మూడేళ్ల క్రితం నాపై ఎంతో నమ్మకంతో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినాయకత్వానికి సహకరించిన నాయకులకు వీరోచితంగా పోరాడి పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. మరోవైపు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ.. తాను నుండి పార్టీ కోసం పని చేశా. పార్టీ కోసం పని చేసిన అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

## మాటలకు అందని విషాదం.. ఇద్దరు కొడుకుల మృతదేహాలను చెరో భూజాన వేసుకుని..

గడ్చిరోలి: మాటల్లో వర్ణించలేని విషాదం ఇదీ. ఈ ప్రపంచంలో ఏ తల్లిదండ్రులకూ ఎదురుకాకూడదని ఆవేదన ఇది. పదేళ్ల కన్నా తక్కువ వయసున్న ఇద్దరు కొడుకులు ఒకేసారి చనిపోయారు. మృతదేహాలను హాస్పిటల్ నుంచి ఇంటికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ లేకపోవడంతో చెరొక డెడ్‌బాడీని భూజాన వేసుకొని 15 కిలోమీటర్ల దూరం నడిచి ఇంటికి చేరుకున్నారు. హృదయాలను మెలిపెడుతున్న ఈ తీవ్ర విషాద ఘటన మహారాష్ట్రలోని గడ్చిరోలిలో వెలుగుచూసింది. అహేరి తాలూకాకు చెందిన దంపతులకు ఈ దయనీయ పరిస్థితి ఎదురైంది. ఇందుకు సంబంధించిన వీడియోను మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత విజయ్ వాడెట్టివార్ ప్రవేశపెట్టారు. ఆ తర్వాత వీడియోను సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారు. “ఇద్దరు అన్నదమ్ముళ్లు జ్వరంతో బాధపడ్డారు. కానీ వారికి సకాలంలో చికిత్స అందలేదు. కొన్ని గంటల్లోనే వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. బాలురు ఇద్దరూ చనిపోయారు. మైనర్ల మృతదేహాలను వారి గ్రామం పట్టిగావ్‌కు తరలించడానికి అంబులెన్స్ కూడా లేదు. తల్లిదండ్రులు వర్షంలో తడిసి బురదగా మారిన మార్గం గుండా 15 కిలోమీటర్ల మేర నడిచారు. గడ్చిరోలి వైద్య సంరక్షణ వ్యవస్థ ఎంత భయంకరంగా ఉందో వాస్తవికత ఈ రోజు మళ్లీ తెరపైకి వచ్చింది” అని విజయ్ వ్యాఖ్యానించారు.

# జగన్ వల్ల రాష్ట్రానికి ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

సుప్రీంలో ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌కు చుక్కెదురు..

భయపడవలసింది జగన్ కాదు, రాష్ట్ర ప్రజలు అని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని... అయినా పద్ధతి మార్చుకోలేదంటూ వ్యాఖ్యలు చేశారు. విజయవాడ వరదలపై జగన్మోహన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బుడమేరు కాలువకి గేట్లు ఎత్తేసామని.. అమరావతి పూర్తిగా మునిగిపోయిందని అంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయం చేయాలని ఆలోచన జగన్‌కు రావడం దురదృష్టకరమన్నారు. వరదల్ని రాజకీయాలు చేయడం జగన్మోహన్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడ్డారు. విపత్తు పరిస్థితుల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రబాబు డ్రోన్లు వినియోగించి బాధితులను ఆదుకున్నారన్నారు. వరదలు వచ్చినప్పుడు మనుషులు చేరుకోలేని ప్రాంతాల్లో కూడా డ్రోన్ల ద్వారా సహాయం అందించామన్నారు. ఇంతగా సహాయం చేస్తున్నా జగన్ బురద రాజకీయాలు చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద నష్టం



అంచనా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జాతీయ విపత్తు అంశంపై కేంద్రంతో మాట్లాడుతున్నామని కేంద్రమంత్రి వెల్లడించారు.

భారీ వర్షాలతో తెలంగాణ ఏ రేంజ్‌లో నష్టం జరిగిందంటే?

మరోవైపు సీఎం చంద్రబాబుపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసలు కురిపించారు. సీఎం చంద్రబాబు పనితీరు మరోసారి ప్రూవ్ అయ్యిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కోవడంలో సీఎం చంద్రబాబు తనకు తానే సాటి అని నిరూపించుకున్నారని తెలిపారు. తితిలీ తుఫాన్ సమయంలో బాబు విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. వరదలను కూడా రాజకీయ లబ్ధికి వాడుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలన చూసి ప్రజలు విసుగుచెంది బుద్ధి చెప్పారన్నారు. సోషల్ మీడియాలో సహాయ కార్యక్రమాలపై దుష్ప్రచారం చేస్తున్నారని... అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడుతోందని... కేంద్రం ఎప్పటికప్పుడు కావాల్సిన సహకారం అందిస్తోందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# చంద్రబాబు, రేవంత్ కు పీఎం మోదీ బిగ్ రిలీఫ్ - భారీ సాయం..!!

మొదటి పేజీ తరువాయి

గత వారం రోజులుగా రెండు రాష్ట్రాల్లోనూ వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తాయి. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వరదల ప్రభావం...నష్టం పైన ప్రధాని మోదీకి లేఖ రాసారు. ఈ వరదలకు జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. తక్షణ సాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. దీంతో, కేంద్ర విపత్తు టీంలను తెలుగు రాష్ట్రాలకు పంపారు. ఇదే సమయంలో కేంద్రం ఈ భారీ మొత్తంగా సాయంగా ప్రకటించింది.

కేంద్ర సాయం

ఏపీలోని విజయవాడ, తెలంగాణలోని ఖమ్మం ప్రాంతాలను వరద ముంచెత్తింది. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల్లోని వరద పరిస్థితి...నష్టం పైన వివరిస్తూ ప్రధానికి లేఖ రాసారు. తెలంగాణలో దాదాపుగా రూ 5,400 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ వివరాలను రేవంత్ కేంద్రానికి నివేదించారు. తెలంగాణలో పర్యటించాలని ప్రధాని మోదీని కోరారు.రాష్ట్రంలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అభ్యర్థించారు. తెలంగాణ కోసం తక్షణ సాయం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

సీఎంల అభ్యర్దన



అదే విధంగా ఏపీ సీఎం చంద్రబాబు సైతం ప్రధాని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో మాట్లాడారు. ఏపీలో వచ్చిన వరదల గురించి వివరించారు. భారీగా పంటనష్టం జరిగిందని..సామాన్య ప్రజలు భారీగా నష్టపోయారని వివరించారు. కేంద్రం నుంచి ప్రత్యేకంగా టీంలు పంపాలని..తక్షణ సాయం ప్రకటించాలని అభ్యర్దించారు. చంద్రబాబు అభ్యర్దనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించారు. హోం శాఖతో పాటుగా డిజాస్టర్ శాఖ అధికారులతో ఒక టీంను ఏపీకి పంపారు. అదే విధంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రెండు రాష్ట్రాలోనూ పర్యటించారు.

రూ 3,300 కోట్ల ఖరారు

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముందుగా ఏపీలో పర్యటించి పరిస్థితులను అధ్యయనం చేసారు. భారీగా నష్టం జరిగిందని...కేంద్రం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు ఉదయం తెలంగాణలో ఏరియల్ సర్వే నిర్వహించారు. సీఎం రేవంత్ తోనూ భేటీ అయ్యారు. ప్రాథమిక నష్టం అంచనాలను రేవంత్ వివరించారు. కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అండగా ఉంటుందని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు. ఇదే సమయంలో కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు సాయంగా రూ 3,300 కోట్లను విడుదల చేస్తున్నట్లు రెండు ప్రభుత్వాలకు సమాచారం ఇచ్చింది.

# అభివృద్ధి, శాంతిభద్రతలకు భరోసా..

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి, భద్రత, ఆర్థిక వృద్ధి తమ ప్రాధాన్యతాంశాలని మేనిఫెస్టోలో బీజేపీ స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లో సుస్థిరత, ప్రగతికి బీజేపీ కట్టుబడి ఉంటుందని తెలిపింది. జమ్మూకశ్మీర్ విషయంలో బీజేపీ చిరకాలంగా అనుసరిస్తున్న విధానాన్ని మేనిఫెస్టో విడుదల సందర్భంగా అమిత్‌షా ప్రస్తావిస్తూ, బీజేపీకి ఈ ప్రాంతంలో చారిత్రక అనుబంధం ఉందన్నారు. పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వంటి ప్రముఖులు చేసిన కృషిని గుర్తుచేశారు. "స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్మూకశ్మీర్ అంశం మా పార్టీకి కీలకంగా ఉంది. ఈ ప్రాంతాన్ని ఇండియాతో కలిపి ఉంచేందుకు మేము నిరంతరం ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాం. కశ్మీర్ భారత అంతర్భాగం. ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే కొనసాగుతుంది. కశ్మీర్ అభివృద్ధి భారత్ అభివృద్ధిలో భాగంగా ఉంటుంది. ఇందుకు బీజేపీ కృతనిశ్చయంతో ఉంది" అని చెప్పారు.

దేశ శాంతికి ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగకూడదు: రాజ్‌నాథ్

370 అధికరణ రద్దు చారిత్రక నిర్ణయం




జమ్మూకశ్మీర్‌ను స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని అమిత్‌షా ప్రశంసించారు. తద్వారా జమ్మూకశ్మీర్‌లో శాంతి, ప్రగతి, సామాజిక న్యాయం సుసాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సైలెంట్‌గా నేషనల్ కాన్ఫరెన్స్ ఎజెండాను సమర్థించిందని విమర్శించారు. మౌనం వల్ల లాభం లేదని, నేషనల్ కాన్ఫరెన్స్ ఎజెండాను అంగీకరిస్తున్నా లేదా అనేది రాహుల్ గాంధీ దేశ ప్రజలు, జమ్మూకశ్మీర్ ప్రజల ముందు వివరణ ఇవ్వాలన్నారు. 370వ అధికరణ అనేది గత చరిత్ర అని, ఎట్టి పరిస్థితుల్లోనూ పునరుద్ధరణ జరగదని చెప్పారు. ఆర్టికల్ 370 కారణంగానే జమ్మూకశ్మీర్ యువకులు హింస వైపు మళ్లారని గుర్తుచేశారు.

మేనిఫెస్టోలో కీలకాంశాలు..

కుటుంబ పెద్ద అయిన మహిళలకు ఏటా రూ.18,000 ఇచ్చేందుకు 'మా సమ్మాన్ యోజన' అనే పథకం తీసుకువస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఉజ్వల స్కీమ్ కింద ఏటా రెండు సిలెండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. 'ప్రగత శిక్షా యోజన' కింద కాలేజీ విద్యార్థులకు ట్రావెల్ అలవెన్స్‌గా ఏటా రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చింది. 'పండిట్ ప్రేమ్ నాథ్ డోగ్రా రోజ్‌గార్ యోజన' కింద జమ్మూకశ్మీర్‌లో 5 లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామన వాగ్దానం చేసింది.

# సీఎం చంద్రబాబు ఏరియల్ విజిట్... నిశితంగా బుడమేరు ప్రాంతం పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ఏరియల్ విజిట్ నిర్వహించారు. బుడమేరు కట్ట తెగిన ప్రాంతాన్ని హెలికాప్టర్‌లో ఏరియల్ విజిట్ ద్వారా సీఎం పరిశీలించారు. బుడమేరు ఏ ఏ ప్రాంతాల గుండా ప్రవహించి కొల్లేరు సరస్సులో కలుస్తుందో పరిశీలించారు. బుడమేరు ఎక్కడ ఎక్కడ ఆక్రమణలకు గురైందో అనే విషయాన్ని ముఖ్యమంత్రి ఏరియల్ సర్వేలో నిశితంగా పరిశీలించారు. బుడమేరుకు పడిన గండ్లు, గండ్లు పూడ్చే పనులను కూడా వీక్షించారు. కొల్లేరు చుట్టూ ఉన్న గ్రామాల స్థితిని ఏరియల్ విజిట్‌లో చూశారు. ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణానది ప్రవాహాలను.. కృష్ణా నది సముంద్రంలో కలిసే హంసల దీవి ప్రాంతాన్ని, కృష్ణానది లంక గ్రామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు.

రేపటి నుంచి ఈ రూట్‌లో వెళ్తున్నారా.. కొత్త చిక్కులు కొన్ని తెచ్చుకున్నట్లే




### వేగంగా గండి పూడ్చివేత పనులు

మరోవైపు బుడమేరు గండి పూడ్చివేత పనులు వేగవంతంగా సాగుతున్నాయి. కుండపోత వర్షంలోనూ గండి పూడ్చివేత పనులను అధికారులు కొనసాగిస్తున్నారు. గండి పూడుస్తూనే మరోవైపు నీటిని కట్టడి చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. మచిలీపట్నం నుంచి వచ్చిన బోట్లను బుడమేరు గండి పడిన ప్రాంతానికి అధికారులు తరలించారు. సరుకు బాదులు నిలబెట్టి నీటిని తాత్కాలికంగా రేకులు ద్వారా వరద నీటికి అడ్డుకట్ట వేయాలని అధికారులు భావిస్తున్నారు.

### 2024: పారిస్ పారాలింపిక్స్ 2024లో భారత్‌కు ఆరో స్వర్ణం.. రికార్డు సృష్టించిన ప్రవీణ్ కుమార్

6వ మద్రాస్ మిలిటరీ బెటాలియన్ నుంచి 120 మంది అధికారులు, జవాన్లు గండి పడిన ప్రాంతానికి వచ్చారు. మరికొద్ది సేపట్లో మిలిటరీ ఆధ్వర్యంలో గండి పూడ్చే కార్యక్రమం ప్రారంభం కానుంది. తాత్కాలికంగా రాడ్లలతో వంతెనల్లాగా నిర్మాణం చేసి దాంట్లో రాళ్లు వేసి పూడుస్తామని మిలిటరీ అధికారులు చెబుతున్నారు. మరికొద్దిసేపట్లో బుడమేరు గండి పడిన ప్రాంతానికి మిలిటరీ అధికారుల సామాగ్రి చేరుకోనుంది. మరోవైపు గండి పడిన ప్రాంతానికి పెద్ద స్థాయిలో మిలిటరీ అధికారులు చేరుకున్నారు.

# నేడు లండన్‌కు జగన్..

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్.. షెడ్యూల్ ప్రకారం గురువారం లండన్‌కు వెళ్లాల్సి ఉంది. ఆయన ఇద్దరు కుమార్తెలు.. బ్రిటన్‌లో చదువుతున్న విషయం తెలిసిందే. వీరిలోపెద్ద కుమార్తె పుట్టిన రోజు ఈ నెలలోనే ఉంది. దీంతో ఆయన కుమార్తెలను చూసేందుకు బ్రిటన్‌కు వెళ్లాల్సి ఉందని.. నెల రోజుల కిందటే హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు నుంచి అనుమతి తెచ్చుకు న్నారు. మొదట అనుమతి ఇవ్వద్దొని సీబీఐ తరపున న్యాయ వాదులు కోర్టును కోరినా.. గతంలో బెయిల్ నిబంధనలు ఉన్నా.. ఆయన బ్రిటన్ సహా స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లి వచ్చారని పేర్కొన్న కోర్టు.. విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చింది. దీంతో తాజా పర్యటనకు 20 రోజుల కిందటే కోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అయితే.. అక్రమాస్తుల కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని, ఒక దేశానికి అని చెప్పి.. వేరేదేశం వెళ్లరాదని ఆంక్షలు విధించింది. ఇదేసమయంలో ఫోన్ నెంబర్లు, పాస్ పోర్టు వివరాలను కూడా పోలీసులకు చెప్పాలని.. బ్రిటన్‌లో ఎక్కడ ఉంటున్నదీ ఎక్కడెక్కడ పర్యటించేది కూడా వెల్లడించాలని పేర్కొంది. మొత్తానికి జగన్‌కు, ఆయన సతీమణికి కూడా విదేశాలకు వెళ్లేందుకు లైన్ క్లియర్ అయింది. ఈ మేరకు వారు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం.. ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి బ్రిటన్‌కు వెళ్లాలి. అయితే.. ఇంతలోనే ఏపీలో పరిస్థితి మారిపోయిం ది. కృష్ణానదికి పోటెత్తిన వరదలు, బుడమేరు పొంగడంతో పలు జిల్లాలు నీటి లో చిక్కుకున్నాయి. దీంతో లక్షలాదిమంది ప్రజలు వరద నీటిలో జలదిగ్బంధమయ్యారు. గత నాలుగు రోజులుగా వారికి ఆహారం కూడా లేదు. మరి ఇలాంటి పరిస్థితిలో వారిని వదిలేసి.. జగన్ బాధ్యత లేకుండా విదేశాలకు వెళ్లిపోతారా? అనేది ఆసక్తిగా మారింది. ఇదిలావుంటే.. మరోవైపు గోదావరికి కూడా.. ఎగువన కురుస్తున్న వర్షాలతో వరద పెరిగింది. ధవళేశ్వరం వద్ద ప్రమాదకర రీతిలో గోదావరి ప్రవహిస్తోంది. దీంతో ఏ క్షణమైనా తూర్పు గోదావరికి కూడా.. ప్రమాదం పొంచి ఉందనే చర్చ సాగుతోంది. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు.. ప్రభుత్వ పక్షాలకు దీటుగా ప్రతిపక్షంగా జగన్ కూడా స్పందించాల్సి ఉంది. కానీ, ఆయన పరిస్థితి చూస్తే.. గత నాలుగు రోజుల్లో కేవలం రెండు సార్లు మాత్రమే విజయవాడలో పర్యటించారు. ఒకసారి కృష్ణ లంక, రెండోసారి బుధవారం రాజరాజేశ్వరి పేటలో పర్యటించారు. ఇంతకు మించి ఎలాంటి సాయం చేయలేదు. కానీ, ప్రజలు మాత్రం ప్రతిపక్షం కూడా అండగా ఉండాలని కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో జగన్ విదేశాలకు వెళ్తే.. ఆయనకు మరింత బ్యాడ్‌నేమ్ వస్తుందని పార్టీ వర్గాలే చెబుతుండడం గమనార్హం. మరి ఏం చేస్తారో చేయాలి.

## ప్రొద్దుటూరు ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ






వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు ఆర్యవైశ్య మండల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 8 గంటలకు సుమారు 1000 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ఉచితంగా చేసినారు ప్రకృతిని కాలుష్యం నుండి రక్షించడానికి మట్టి వినాయకుల పూజ చేయాలని ఆర్యవైశ్య మండలం సంఘం అధ్యక్షులు దొంతు ఓబులేసు గారు కోరారు వీ రు నాలుగు సంవత్సరముల నుండి ప్రతి వినాయక చవితికి మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు దొంతు ఓబులేసు, ఉపాధ్యక్షులు చీతిరాల సుబ్రహ్మణ్యం, కార్యనిర్వాహణాధికారి చుండూరు ఉపేంద్ర, కోశాధికారి పల్ల ధర్మసేన, జాయింట్ సెక్రెటరీ పందిటి నాగేశ్వరయ్య మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## పంజాబ్ నేసషనల్ బ్యాంకు ను కన్నాయిగూడెం కు తరలించాలి.

### డా జాడి రామరాజు నేత




కన్నాయిగూడెం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : సెప్టెంబర్ 6 శుక్రవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రలో ఉన్న నేసషనల్ బ్యాంకు ముందు కన్నాయిగూడెం బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని పంజాబ్ నేసషనల్ బ్యాంకుసేవలు కన్నాయిగూడెం అందించాలని ధర్నా నిర్వహించడం జరిగింది లిఈ ధర్నా కార్యక్రమనికి ముఖ్య అతితులుగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆదిలాబాద్ కిసాన్ మోర్చా జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మరియు భూపాలపల్లి మాజీ రైతుసామాన్య సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య లిలిలి మాట్లాడుతూ కన్నాయిగూడెం లో ప్రజలకు సేవలు అందించడం కోసం పంజాబ్ నేసషనల్ బ్యాంకు 1991 లో కన్నాయిగూడెం బ్రాంచి ఓపెన్ చేసి సేవలు అందించడం జరిగింది కానీ అనివార్య కారణాల వలన బ్యాంక్ కు బిల్డింగ్ లేక రక్షణ లేదాని కారణం తో 1992 ఏటూరునాగారం తరలించి నారు 1992 నుండి పంజాబ్ నేసషనల్ బ్యాంకు సేవలు కన్నాయిగూడెం మండల ప్రజలకు సేవలు అందిస్తున్నారు కానీ అక్కడి ప్రజలు బ్యాంక్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన ఫలితం లేదని అదేవిదంగా రాకపోకలు చెయ్యడం వలన రైతులు పనులు వదిలి పెట్టుకొని తిరిగి న ఫలితం లేదని అన్నారు అదే విదంగా కన్నాయిగూడెం నుండే పంజాబ్ బ్యాంక్ సేవలు అందించాలని ఇప్పుడు కన్నాయిగూడెం లో బిల్డింగ్ లు పోలీస్ స్టేషన్ తహసీల్దార్ ఆఫీస్ ఎంపీడీఓ ఆఫీస్లు అన్ని ఉన్నాయి కాబట్టి పంజాబ్ నేసషనల్ బ్యాంకు సేవలు కన్నాయిగూడెం నుండి అందించాలని అన్నారు అదే విదంగా బీజేపీ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా సోమవారం రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో ప్రజలు పాల్గొనాలని అన్నారు పంజాబ్ నేసషనల్ బ్యాంకు కన్నాయిగూడెం నుండిబ్యాంకు సేవలు అందించే వరకు నిరసన తెలియచేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ ఉపాధ్యక్షులు బొగ్గుల భాస్కర్ బీజేపీ కార్యదర్శి అచ్చ రాజేందర్ బీజేపీ యువమోర్చ నాయకులు జనగాం ఆనంద్ బీజేపీ భూతు అధ్యక్షులు గద్దం శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

### -హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం గ్రామసభ...

### -హాజరైన అన్ని కుల సంఘాల ప్రజలు



రామడుగు,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం గ్రామ సభ జరిగింది.గత కొద్ది రోజుల క్రితం గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు నేచర్ యూత్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా కలిసి హనుమాన్ ఆలయ పున ర్నిర్మాణానికి పూజా కార్య క్రమాలు నిర్వ హించారు. ఈ క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకట్రాంరెడ్డిలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఎంపీఓ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ఎంపీ ఓ శ్రావణ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల నుండి ఆలయ నిర్మాణం కోసం సంతకాల సేకరణ చేపట్టారు.హాజరైన 117 మంది ప్రజలు సంతకాలు చేశారు.. అనంతరం ఎంపీ ఓ శ్రావణ్ మాట్లాడుతూ హనుమాన్ ఆలయ గుడి నిర్మాణం కోసం ప్రజలు తమ మద్దతు తెలిపేవారు చేతులు లేపాలని సూచించడంతో హాజరైన ప్రజలందరూ చేతులెత్తి తమ మద్దతును ప్రకటించారు.గుడి నిర్మాణం వద్దని ఒక్కరు కూడా మద్దతు ఇవ్వలేదు.దీంతో కొద్దిసేపు ఎంపీఓ కు గ్రామస్తులకు గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి లకు వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడున్న పోలీసులు వారించి శాంతింప చేశారు.ఈ కార్యక్రమంలోచొప్పదండి సిఐ అశోక్ రామడుగు చొప్పదండి ఎస్ఐలు శేఖర్ గొల్లపల్లి అనూష పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నేచర్ యూత్ క్లబ్ సభ్యులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం -పర్యావరణాన్ని కాపాడుకుందాం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : కరీంనగర్ కలెక్టరేట్లో సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మట్టితో తయారుచేసిన గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కరగకపోవడం వల్ల నీటి కాలుష్యం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, మెప్మా పీడీ స్వరూపారాణి పాల్గొన్నారు.

# ఆరోగ్యం విషయంలో ముందుచూపు అత్యంత అవసరం




రేపల్లె సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఆరోగ్యం పాడైపోయాక డాక్టర్ల వద్దకు పరుగులు పెట్టే కన్నా ముందు జాగ్రత్త అత్యంత అవసరము అని మరియు ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం పట్ల, తన కుటుంబం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,డాక్టర్ వసంతం వీరరగవయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కుటుంబానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఆరోగ్యానికి సంబంధించి ఏ చిన్న రుగ్మత కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏర్పడినను దానికి అత్యంత ఆరోగ్యం విషయంలో ముందుచూపు అత్యంత అవసరం ఆరోగ్యం పాడైపోయాక డాక్టర్ల వద్దకు పరుగులు పెట్టే కన్నా ముందు జాగ్రత్త అత్యంత అవసరము అని మరియు ప్రతి వ్యక్తి తన ఆరోగ్యం పట్ల, తన కుటుంబం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వారు తమ కుటుంబానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఆరోగ్యానికి సంబంధించి ఏ చిన్న రుగ్మత కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఏర్పడినను దానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ముందు చూపుతో వ్యవహరించటం అత్యవసరమని, అందుకోసం ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు తమ కుటుంబ సభ్యులందరికీ ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకుని ఏ విధమైన శారీరక రుగ్మతలు లేవని నిర్ధారించుకోవాలని, ఈ విధమైన పద్ధతి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో జరుగుతూ ఉందని అభివృద్ధి చెందుతున్న మన దేశాల లాంటి దేశాలలో ఇప్పటికీ కూడా ఆరోగ్యం పట్ల అశ్రద్ధ, అజాగ్రత్త ఎక్కువని చాలామంది ఆరోగ్యం విషమించిన తర్వాతే డాక్టర్ల దగ్గరికి పరిగెత్తుతున్నారని అంతకుముందు మెడికల్ షాపులకు వెళ్లి ఏవో ఏవో బిళ్ళలు మాత్రం వాడుకుంటున్నారని, ఇది సరైన విధానం కాదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ మరియు సంజీవని మల్టీ స్పెషాలిటీ మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్స్ రేపల్లె నిర్వాహకులు అయిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య స్థానిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఈరోజు జరిగిన 68వ ఇన్సూరెన్స్ సెలబ్రేషన్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్షల వైద్య శిబిరంలో మాట్లాడుతూ తెలియజేశారు ఈ ఆరోగ్య శిబిరాన్ని ప్రత్యేకించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కొరకు మరియు ఏజెంట్లు కొరకు బ్రాంచ్ మేనేజర్ జి. ఉమామహేశ్వర రావు ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కే ఎన్ డి వి ప్రసాద్ క్యాంపు ఏర్పాట్లు పరిశీలించారు. ప్రముఖ ఎల్ఐసి రేపల్లె బ్రాంచ్ ఏజెంట్ అయిన పరుచూరి నాగభూషణం ఈ హెల్త్ క్యాంపు కన్వీనర్ గా వ్యవహరించారు. ఏవో కె వి కోటేశ్వరరావు ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్యాంపులో షుగర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు, బీపీ పరీక్షలు, కండ్లకు సంబంధించిన రుగ్మతల గురించిన పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కూడా అయినా డాక్టర్ వసంతం వీర రాఘవయ్య గారితో కలిసి డాక్టర్ల బృందం డాక్టర్ మనోహర్, డాక్టర్ అసిఫుల్లా సాధిక్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సాయి కృష్ణ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ కార్యనిర్వహక కమిటీ సభ్యులు సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ క్యాంపు రేపల్లె కు చెందిన సంజీవని మల్టీ స్పెషాలిటీస్ మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ సహకారంతో లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా రేపల్లె బ్రాంచ్ నేతృత్వంలో నిర్వహించబడింది.

### డాక్టర్ వసంతం వీరరాఘవయ్య మేనేజింగ్ డైరెక్టర్

సంజీవని మల్టీ స్పెషాలిటీస్ మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్స్ రేపల్లె. ప్రాధాన్యత ఇచ్చి ముందు చూపుతో వ్యవహరించటం అత్యవసరమని, అందుకోసం ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు తమ కుటుంబ సభ్యులందరికీ ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకుని ఏ విధమైన శారీరక రుగ్మతలు లేవని నిర్ధారించుకోవాలని, ఈ విధమైన పద్ధతి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో జరుగుతూ ఉందని అభివృద్ధి చెందుతున్న మన దేశాల లాంటి దేశాలలో ఇప్పటికీ కూడా ఆరోగ్యం పట్ల అశ్రద్ధ, అజాగ్రత్త ఎక్కువని చాలామంది ఆరోగ్యం విషమించిన తర్వాతే డాక్టర్ల దగ్గరికి పరిగెత్తుతున్నారని అంతకుముందు మెడికల్ షాపులకు వెళ్లి ఏవో ఏవో బిళ్ళలు మాత్రం వాడుకుంటున్నారని, ఇది సరైన విధానం కాదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ మరియు సంజీవని మల్టీ స్పెషాలిటీ మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్స్ రేపల్లె నిర్వాహకులు అయిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య స్థానిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఈరోజు జరిగిన 68వ ఇన్సూరెన్స్ సెలబ్రేషన్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్షల వైద్య శిబిరంలో మాట్లాడుతూ తెలియజేశారు ఈ ఆరోగ్య శిబిరాన్ని ప్రత్యేకించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కొరకు మరియు ఏజెంట్లు కొరకు బ్రాంచ్ మేనేజర్ జి. ఉమామహేశ్వర రావు ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కే ఎన్ డి వి ప్రసాద్ క్యాంపు ఏర్పాట్లు పరిశీలించారు. ప్రముఖ ఎల్ఐసి రేపల్లె బ్రాంచ్ ఏజెంట్ అయిన పరుచూరి నాగభూషణం ఈ హెల్త్ క్యాంపు కన్వీనర్ గా వ్యవహరించారు. ఏవో కె వి కోటేశ్వరరావు ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్యాంపులో షుగర్ వ్యాధికి ముందస్తు పరీక్షలు, బీపీ పరీక్షలు, కండ్లకు సంబంధించిన రుగ్మతల గురించిన పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కూడా అయినా డాక్టర్ వసంతం వీర రాఘవయ్య గారితో కలిసి డాక్టర్ల బృందం డాక్టర్ మనోహర్, డాక్టర్ అసిఫుల్లా సాధిక్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సాయి కృష్ణ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ కార్యనిర్వహక కమిటీ సభ్యులు సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ క్యాంపు రేపల్లె కు చెందిన సంజీవని మల్టీ స్పెషాలిటీస్ మరియు ఎమర్జెన్సీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ సహకారంతో లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా రేపల్లె బ్రాంచ్ నేతృత్వంలో నిర్వహించబడింది.

## విజయవాడ వరద బాధితులకు లక్ష్మి ఫౌండేషన్ అధ్యక్షుడు ఉంగరాల గణేష్ ఆధ్వర్యంలో రంపయర్రంపాలెం రంపరాయల్స్ వాట్సప్ గ్రూప్ ద్వారా వాటర్ బాటిల్స్,పాలు, బ్రెడ్స్





తూర్పుగోదావరి జిల్లా, గోకవరం,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రంపయర్రంపాలెం గ్రామం నుండి 3000 వాటర్ బాటిల్స్, 1500 బ్రెడ్ ప్యాకెట్స్,1000 పాలు ప్యాకెట్స్ పంపించడం జరిగిందని తెలియజేశారు. వీటన్నిటినీ తరలించేందుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సొంత వాహనాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో రంపరాయల్స్ గ్రూప్ సభ్యులు,గ్రామ పెద్దలు టీడీపీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఉంగరాల రాము, గ్రామ సర్పంచ్ బాదంపూడి ప్రకాష్, గ్రామ టిడిపి అధ్యక్షులు సత్యం పెద్దబ్బులు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుల్లింకల నాని,జనసేన పార్టీ సీనియర్ నాయకులు నవనాసి విష్ణు,సూరపురెడ్డి రామకృష్ణ,పంతం వీరబాబు,దేవారాపు పెద్దకాపు,నవనాసి గణపతి,కసిరెడ్డి రవి, పంతం సత్తిబాబు,తోట ఆంజనేయులు, కాకర విష్ణు,కోట సత్తిబాబు,చేర్ల నాని,గుడిసే లక్ష్మీనారాయణ,బొరుసు బుల్లిబాబు,గంటా చిలక, కాళ్ళ దుర్గా ప్రసాద్, కాళ్ళ మాధవ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరదలకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుంది.



రేపల్లె సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఇటీవల వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుం టుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్న శుక్రవారం మం డలంలోని పెనుమూడి కలకట్ట దిగువలో ఉన్న పల్లెపాలెం ప్రజలను ఆయన పరామ ర్శించారు ఓడిపోయిన ఇళ్లను చూసి చెల్లించిపోయారు అనంతరం పల్లెపాలెం ప్రజలతో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు అనుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాను ప్రజలు అధైర్యాలు పడుకొని తెలియజేశారు. అంటురోగాలు ప్రబలకుండా ఆరోగ్య సిబ్బంది పంచాయతీ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఎవరికి అయినా అనారోగ్యం వస్తే వెంటనే డాక్టర్లు రోగిని పరిశీలించి తగిన వైద్యం చేయించాలన్నారు. మెడికల్ క్యాంపులో తప్పనిసరిగా పాముకాటు మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు ఈ వరదలకు పాములు పుట్టుకొచ్చి ఉంటాయని తగిన జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు వీరి వెంట ఆర్డిఓ హీలా షారొన్ తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## పందివాగు పై నూతన హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

### వర్షాలకు దెబ్బ తిన్న రాగంపేట-ఆర్నకొండ రోడ్డును పునర్నిర్మించాలి



చొప్పదండి,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ :ఆర్నకొండ నుంచి రాగంపేట వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డు ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నదని ఆర్నకొండ సమీపంలో కల్వర్టు వద్ద ఇప్పటికే మంజూరై ఉన్న సైడ్ డ్రైన్ పనులను గుత్తేదారుకు అప్పగించి పనులు ప్రారంభింపజేయాలని కల్వర్టును రిపేర్ చేసి వరద నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని అదేవిధంగా ఆర్నకొండ - గోపాలరావుపేట రోడ్డు ధ్వంసం అయినందున పునర్నిర్మానం చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు,చొప్పదండి ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర రహదారికి రెండు కిలోమీటర్ల దూరంలో చిన్నపాటి వర్షం పడ్డా కూడా రాగంపేట గ్రామం నుంచి మొదలుకొని గోపాల్ రావు పేట వరకు అధ్వానంగా మారడం వలన ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకొని పంది వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కృష్ణారెడ్డి కోరారు.

## ప్రజలకు ఆహారం పశువులకు పశుగ్రాసం పంపిణీ చేసిన వడ్రాణం హరిబాబు నాయుడు.





పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం విజయవాడలో భారీ వర్షాల వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఆహార పొట్లాలు ఆకలితో అలమటించిపోతున్న పశువులకు ఎండు గడ్డి నీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ,గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల పరిశీలకులు వడ్రాణం హరిబాబు నాయుడు కోటమి శ్రేణులు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ గత వైయస్సార్సీపి ప్రభుత్వము చేసిన తప్పిదాల వలన ఈరోజు పజలు శిక్ష అనుభవించటం జరిగినది. బుడమేరుకి ముందే గత ప్రభుత్వం పూడికతీత పనులు పూర్తిచేసి కట్టలను బలంగా నిర్మించినట్లయితే ఈరోజు ఈ విపత్తు జరిగేది కాదని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఈ ప్రకృతి వైపరీత్యం జరిగిన నాటి నుండి నిద్రాహారాలు మానుకొని రేయి,పగలు బాధితుల వద్దకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆహారాన్ని అందిస్తూ అలాగే ఈ ప్రకృతి విపత్తి నుండి ప్రజలను కాపాడటానికి అధికారులను ఆదేశించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకునే విధంగా కృషి చేయటఎవ్వరు ఎప్పటికీ మర్చిపోలేని విషయమన్నారు. అలాగే యువ నాయకులు లోకేష్ బాబు కూడా సహాయ చర్యలను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు తగుచూచనలు చేస్తూ బుడమేరుకు పడిన గండ్లను పూడ్చి వేయుటకు జయవంతంగా తన వంతు కృషిని నిర్వర్తించారు. వీరు ఇరువురిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కూడా సహాయక చర్యలలో పాల్గొని వరద బాధితులకు అండగా నిలిచి దేశ చరిత్రలోనే తెలుగుదేశం పార్టీ అంటే ఒక క్రమశిక్షణ, సేవా తత్పరతకు. నిదర్శనమని నిరూపించినారు. అలాగే కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,వారి సోదరులు రవిశంకర్ వారి ట్రస్టు ద్వారా గుంటూరు జిల్లాలో బాధితులకు బట్టలు,ఆహారము పంపిణీ చేసి వారి యొక్క సేవా తత్పరత చాటుకున్నారు. వీరిలాగే విజయవాడలో పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కూడా విజయవాడలో బాధితులకు నిత్యము ఆహారము, నీరు, పాలు అందే విధంగా కృషి చేస్తున్నారుని ఇలాగే లోకేష్ బాబు పిలుపుమేరకు రాష్ట్రమంత్రులు , గుంటూరు, కృష్ణ జిల్లా శాసనసభ్యులు అందరూ కూడా సహాయక చర్యలలో పాల్గొని ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి తాళ్లూరు లిఫ్ట్ పునరుద్ధరణ పనులు చేపట్టాలిబి



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : బిందుమాధవి రఘురామ్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జగ్గంపేట మండలంలో సుమారు 500 ఎకరాల పంట నీట మునిగి నష్టం వాటిల్లిందని,ఆ రైతులను ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ రోజు కాకినాడలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ మండలంలో పలు సమస్యలు సభ దృష్టికి తీసుకువెళ్లారు. రామవరం గ్రామ పరిధిలో కండి కాలువ వద్ద మరియు జగ్గంపేట మండలంలో యం యస్ ఎన్ చారిటీస్ భూములు వద్ద చాలా మంది రైతులు నష్టపోయారని వారిని ఆదుకోవాలని కోరారు. వర్షాల వల్ల పంటకు పలు తెగుళ్ళు వచ్చే అవకాశం ఉందని వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు మేలు చేసే తాళ్ళూరు లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరణ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు.కలెక్టరు స్పందిస్తూ 50 కోట్లతో ప్రతిపాదనలు పంపామని తెలియజేసారు.గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఈ లిఫ్ట్ ఇరిగేషల్ పునరుద్దరణకు 2018లోనే ప్రతిపాదనలు చేశారని, అయినా పనులు జరగలేదని,ఇప్పటికైనా పునరుద్ధరణ జరాలని,ముందు పనిచేసిన కాంట్రాక్టర్ లతో చర్చలు జరిపి వాయిదా పద్దతిలో బిల్లులు చెల్లించేలా ఒప్పించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. జగ్గంపేట ముంపునకు కారణం అవుతున్న వీరమ్మ చెరువు కాలువ పూడికతీత పనులు గత 3 సంవత్సరాల నుండి అధికారుల దృష్టికి తీసుకువెళుతున్న పరిష్కారం కావడం లేదని కొత్త కలెక్టర్ దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ తాను స్వయంగా విజిట్ చేసి పరిష్కారం చేస్తామని తెలియజేసారు.జగ్గంపేట సి హెచ్ సి హాస్పిటల్ శిథిలావస్థకు చేరుకుందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఒకే రూమ్ లో డాక్టర్లు అందరూ ఓ పీ చూస్తున్నారని,నిర్మాణం లో ఉన్న నూతన హాస్పిటల్ త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కోరారు.

## మేడికొండ వర్షిత కు సీఎం రిలీఫ్ ఫండ్ 1,5 లక్షలు పంపిణీ



రేపల్లెసెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మండలంలోని కైతేపల్లి గ్రామానికి చెందిన మేడికొండ వర్షిత అనారోగ్యంతో బాధపడున్నా విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రివర్యులు శ్ అనగాని సత్యప్రసాద్ అండగా నేనుంటాను అని భరోసాఇచ్చి ప్రభుత్వంతో చర్చించి వారి తర్వాత చొరవతో వైద్య ఖర్చులు కొరకు అవసరమగు 1,50,000 మంజూరు చేయించి దానికి సంబంధించిన లెటర్ ను వర్షితకి అనగాని సోదరుడు అనగానే శివప్రసాద్ అందజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ, తేజ టిడిపి నాయకులు పాల్గొన్నారు

# దుర్గ నగర్ లేఅవుట్ కాలనీ లంచ్ భవన ప్రారంభోత్సవం.....

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ గారు వారి సతీమణి మనాలి ఠాగూర్ .....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : నాకు ఒక అవకాశం ఇచ్చినందుకు రామగుండం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాను. నాకు సహకరించండి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. దుర్గ నగర్ లేఅవుట్ కాలనీ లంచ్ భవన ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ. రామగుండం శాసనసభ్యుడిగా నాకు అవకాశం కల్పించినందుకు మీ అందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నా, గత పాలకులు తప్పులు చేయడం వలన ఈ రాష్ట్రం అప్పుల పాలైంది. అయినప్పటికీ రామగుండం నియోజకవర్గాన్ని 250 కోట్లతో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు దుదెల శ్రీధర్ బాబు కి రామగుండం నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతూ, రామగుండం లో 800 మెగావట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ను శ్రీకారం చుట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా నగర్ లేఔట్ కాలనీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభజన అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య విభాగం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.....

పాత సొసైటీ గ్రూప్ రద్దు చేసి ,నిధులపై శ్వేత పత్రం విడుదల చేసి కార్మికులకు ఎన్నికలు నిర్వహించాలి...



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రామగుండం నగరపాలక సంస్థ లోని పనిచేస్తున్న పారిశుద్ధ్య విభాగం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏం.ఏ గౌస్ ,మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. పారిశుద్ధ కార్మికుల జీవితాలు రోజు రోజుకు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, శ్రమకు తగ్గట్టు ఫలితం లేకుండా ఇష్టానుసారంగా పని ఒత్తిడి పెంచి కనీస వేతనాలు ఇవ్వడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అవుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే వర్షాకాలం కావడంతో నిరంతరం భారీ వర్షాలతో నగరం మొత్తం చెత్తా చెదారంతో నిండిపోతూ, రోడ్లు మొత్తం చెరువులను తలపిస్తూ, బురద మాయం అవుతున్నాయని, పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్న తరుణంలో పారిశుద్ధ్య కార్మికులకు పని భారం పెరుగుతుందని, కావున వారికి అన్ని రకాలుగా ఉద్యోగ భద్రత కల్పించవలసిన రామగుండం నగరపాలక వర్గం కానీ, అధికార యంత్రాంగం కానీ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. పరిశుద్ధ విభాగం కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలను చెల్లించవలసిన అవసరం ఉందని వారన్నారు, వారికి ప్రమాద బీమా క్రింద ఒక కార్మికుడికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య విభాగం కార్మికులకు కనీస అవసరాల కొరకు పనిముట్లు కాని ఇతరాత్ర సామాగ్రి రైన్ కోట్లు, నాణ్యతతో కూడినటువంటి పరికరాలను ఇవ్వాల్సింది పోయి చాలీచాలని విధంగా కొంతమందికి ఇచ్చి మరి కొంతమందికి ఇవ్వకుండా నిర్లక్ష్యం తగదని, చివరికి రైన్ కోట్లలో కూడా కుంభకోణం జరిగుతుందని అనేక ఆరోపణలు ఉన్నాయని, రెండు లక్షల అయితే 5 లక్షల రూపాయలు బిల్లులు పెట్టుకునే పద్ధతి మార్చుకోవాలని వారు హితువు పలికారు. అదేవిధంగా శానిటేషన్ విభాగం కు చెందిన ఓ అధికారిని సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి సాక్షాత్తు గౌరవ కలెక్టర్, అదనపు కలెక్టర్, కమిషనర్ లు అట్టి అవినీతి అధికారిని పక్కకు పెడుతున్నామని చెప్పి ఇంతవరకు కూడా అధికారిని ఎందుకు తొలగించలేదని, ఆ అవినీతి అధికారి వల్ల ముఖ్య అధికారులకు ఎందుకు అంత శ్రద్ధ వహిస్తున్నారని అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.అవినీతి అధికారిని ఒకరిద్దరూ అధికార పార్టీ నేతలు తమ స్వలాభం కోసం కాపాడుకుంటున్నారా...? అని ప్రశ్నించారు. అట్టి అవినీతి అధికారిని తొలగించకుంటే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మరిన్ని ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పారిశుద్ధ్య విభాగం కార్మికులు అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల సమయంలో వారు అనేక రకాలుగా కష్టపడి పని చేస్తే వారికి రావలసిన వేతనాలు ఇప్పటివరకు కూడా రాకపోవడం నిజంగా దురదృష్టకరమని, కమిషనర్ , అదనపు కలెక్టర్ పై అధికారులతో మాట్లాడి వారికి రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే ఇప్పించే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా వీర్లపల్లి నుండి ఓ సీనియర్ కార్మికుడు గోదావరిఖనికి నడుచుకుంటూ వచ్చి పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్నాడని, కావున ఆయనకు రవాణా భారం ఇబ్బందుల అవుతున్న తరుణంలో వారిని వీర్ల పల్లిలోనే ఉద్యోగం చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న సూపర్వైజర్ లను మార్చడం వల్ల డివిజన్లో పారిశుద్ధ్య చెత్తా,చెదారం ఎక్కడపడితే అక్కడ ఉండడంతో సూపర్వైజర్లను కొత్తవారిని నియమించడంతో వారికి అవగాహన లోపంతో అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరగుతుందని, దానివల్ల పాత పద్ధతిలోనే సూపర్వైజర్లు ఉంటేనే ప్రజలకు కొంత మేలు జరుగుతుందని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు స్పందించి, మళ్లీ సూపర్వైజర్లను యధావిధిగా పాత పద్ధతులకే నియమించడం జరిగింది, దీనికి సహకరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాక్కన్ సింగ్ కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య విభాగంలో ఆటో ట్రాలీ ట్రాక్టర్ డ్రైవర్లను ఇబ్బంది పెడుతున్న అధికారులు తమ పద్ధతులు మార్చుకోవాలని లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. పారిశుద్ధ్య వాహనాలకు సంబంధించి పెట్రోల్ కానీ డీజిల్ గాని సరిపోయే విధంగా పోయాలని, తక్కువ పోసేసరికి ఎక్కడపడితే అక్కడే వాహనాలు నిలిచిపోవడం వల్ల డ్రైవర్లు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే రోడ్డు పై వాహనాలు ఆగితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కావున పెట్రోల్ డీజిల్ చూసుకునే అధికారిని వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.




## ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట, ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం....

రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 91 చెక్కులు రూ. 91 లక్షల పదివేల 56 రూపాయలు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన లో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను మూడో విడతగా పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళా ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు అని బడ్జెట్లో మహిళలకు ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ అభ్యున్నతే మా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని, ఇందిరమ్మ రాజ్యంలో రానున్న రోజుల్లో మహిళా సాధికారత రాజ్యాంగ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు అన్నారు. 800 వందల మెగావట్లవిద్యుత్ పవర్ ప్లాంట్ శ్రీకారం చుట్టం అని ,నిరుద్యోగులు ఎవరు కూడా ఆధర్య పడద్దు ధైర్యంగా ఉండండి నేనున్నాను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజకవర్గంలో పలు దఫాలుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని అందకపోవడంతో తిరిగి మూడోవ విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ, రేషన్ కార్డు అందించే విధంగా కృషి చేస్తుందని అభయమిచ్చారు. సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు తెరలేపాయని, వారికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రజల కోసమే తాము పని చేస్తామని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, మేయర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి.





పొన్నూరుసెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వరరావు స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. వెల్లలూరు ,మునిపల్లె, బ్రాహ్మణ కోడూరు, జూపూడి, దోప్పలపూడి, మన్నవ గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడుతూ నీటిని బయటికి పంపి ఒక ఎకరానికి బూస్టర్ డోస్ కింద 30 కిలోల యూరియా 10 కిలోల పొటాషియం చల్లుకోవాలని సూచించారు. ఒక ఎకరానికి కార్బనిజం మ్యాంగోజబ్ కలిగివున్న శిలీంద్ర నాశిని మందును 400 గ్రా. ఫార్మాలేషన్ నెంబర్ 4తో కలిపి 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి రైతు పంట నమోదు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడిఏ రామకోటేశ్వరి, ఏవో దేగల వెంకటరామయ్య, కూటమి నాయకులు బండ్లమూడి బాబురావు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## 135 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ



పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం పెదకాకాని గ్రామంలోని దర్గా ఏరియాలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన 135 కుటుంబాలకు నిత్యవసర సరుకులను ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించాలి: మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు




పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కమీషనర్ యం. రమేష్ బాబు, డి ఈ యం.ఏడుకొండలు శుక్రవారం పలు వార్డుల్లో పర్యటించారు.భావనగర్ కాలనీ 1వ వార్డు, డి.ఆర్.కె కాలనీ 14వ వార్డు, ఆంజనేయస్వామి గుడి వద్ద, నేతాజీ నగర్ 17వ వార్డు, శాంతినగర్ 19వ వార్డులు పరిశీలించి శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి సూచనలు జారీ చేశారు. వార్డ్ సచివాలయ శానిటరీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ లో జిల్లా అన్ని విభాగాల అధికారులతో ప్రజా ప్రతినిధుల తో సమావేశం

ఇర్రిపాక ప్రైమరీ హెల్త్ సెంటర్ పై ప్రశ్నించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట , సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : కాకినాడ లో గల ఉమ్మడి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని విభాగాల అధికారులతో ప్రజా ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా 2019 వ సంవత్సరం నుండి జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ప్రైమరీ హెల్త్ సెంటర్ (పీహెచ్ సి) కనబడటం లేదని జిల్లా వైద్యశాఖ అధికారిని ప్రశ్నించారు. ముఖ్యంగా హాస్పటల్ ఏర్పాటు చేసి వైద్యులను నియమించి ఆ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో తేవాలని హాస్పటల్ తీసుకొస్తే గత పాలకులు హాస్పటల్ పట్టించుకోక పోవడంతో వైద్యులు ఏమయ్యారు సిబ్బంది ఏమయ్యారని ప్రశ్నించారు. వెంటనే హాస్పటల్ మళ్లీ ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని ప్రభుత్వ భాగస్వామ్యం జిల్లా పరిషత్ నిధులు సమకూర్చి వెంటనే రోడ్లకు గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేయాలని నెహ్రూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి....

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...






రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పంచాయతీరాజ్ అధికారులు పర్యటించి కావలసిన మౌలిక సదుపాయాల వివరాలు సేకరించి, వాటికి ఎస్టిమేషన్ ఏసి అట్టి పనులను 20 రోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలేచిన టిడిపి కన్వీనర్ బొరాగం శ్రీనివాసు



వేలేరుపాడు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూర్ మండలాలలో గోదావరి వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించిన పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీ పునరవాస కేంద్రాలకు తరలించడం జరిగింది వారికి దగ్గరుండి వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగింది బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ గోదావరి వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎప్పుడు ఏ అవసరమొచ్చిన అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు గోదావరి వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించటం జరిగింది. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు,అమలవరపు అశోక్,మండల అధ్యక్షులు మధుర.రమణ,కట్టం రాంబాబు,కోటగిరి సత్యనారాయణ, రమణ రాజు,కొమ్మన. వెంకటేశ్వరరావు, కరుటూరి. రాధాకృష్ణ, కోటిపల్లి ముత్యాలరావు, శాఖమూరి. సంజీవులు,సలీమ్ , కురుమెళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు సహాయం చేసిన కాకతీయ- అపోలో విద్యాసంస్థలు.




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గత వారం రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు , విజయవాడ చరిత్రలోఎప్పుడూ చవిచూడని ,బుడమేరు వరద ముంచెత్తిన వేళ, ఒక్కసారిగా ఎన్నో కుటుంబాలు, అతలాకుతలమై, నేటికీ రాజరాజేశ్వరి పేట, జక్కంపూడి కాలనీ, వై. ఎస్. ఆర్ కాలనీ, మొదలగువాసులు, జలదిగ్బంధంలోనే ఉన్నారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, అధికారులు, ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ప్రజాక్షేత్రంలో అహర్నిశలు శ్రమిస్తున్నారు. దీనికి స్ఫూర్తిగా ది 5వ తారీకు అనగా గురువారంస్థానిక నందిగామ కాకతీయ అపోలో విద్యా సంస్థలు, మేనేజ్మెంట్ వారి సహాయం తో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి సేకరించిన ఒక 1,50,000 రూపాయలు, విలువచేసే బియ్యం, కందిపప్పు, నూనె, సబ్బులు, పేస్టులు, వాటర్ బాటిల్స్, బిస్కెట్లు, దుస్తులను, ఒక లారీలో విజయవాడ తీసుకువెళ్లి, కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పంపిణీ చేయడం జరిగినది. కొన్ని దీనస్థితిలో ఉన్న ప్రాంతాలకు, వెళ్లడానికి, నీరు ఉన్నందువల్ల వెళ్లలేక వాటిని, 8వ తారీకు, అనగా ఆదివారం రోజున పంపిణీ చేయడం జరుగుతుంది ఈ సహాయ ఉద్యమంలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు, మిత్రులకు, వ్యాపారస్తులకు, ఎస్ ఎఫ్ ఐ వారికి కాకతీయ - అపోలో విద్యాసంస్థలు కృతజ్ఞతా పూర్వక అభినందనలు తెలియచేసుకుంటున్నాం. వర్షం రోజున, విజయవాడ రహదారి పై, ఐతవరం వద్ద, రాకపోకలు నిలిచిపోయినప్పుడు కూడా ఎంతోమందికి పులిహోర ప్యాకెట్స్, అందించడంతోపాటు మధ్యాహ్నం భోజనాల్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. కాకతీయ - అపోలో విద్యాసంస్థలు, వారి తల్లిదండ్రులు, సేవాభావాన్ని చాటుకున్నారు.



## బంగారు పతకం సాధించిన మోడెం వంశీని, జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి ని అభినందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్



ఎటపాక సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ కు చెందిన మోడెం వంశీ అనే నిరుపేద గిరిజన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో, 9 దేశాలతో తలపడి ఇండియాకి బంగారు పతకం సాధించడం జరిగింది. అక్టోబర్ 4వ తారీఖు నుండి 13వ తారీకు వరకు సౌత్ ఆఫ్రికాలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. ఈ బంగారు పతకం సాధించిన మోడెం వంశీని, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మరియు కోచ్ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ( జీవన్ హాస్పిటల్) కోశాధికారి మహంతి వెంకటకృష్ణ జి ( నేషనల్ పవర్ లిఫ్టర్ ) రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, కాశీ హుస్సేన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వికారాబాద్ జిల్లా చెన్గోముల్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ రఫిక్ ను డికొట్టి పరారైన బుల్లెట్ బైకిస్టు..!!



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పూడూరు మండలం చెన్గోముల్ గ్రామ శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ , వెహికల్ చెకింగ్ నిర్వహించిన పోలీసులు... బుల్లెట్ బైక్ పై ముగ్గురు వ్యక్తులు ఉండడంతో (త్రిబుల్ రైడింగ్) అడ్డుకునే ప్రయత్నం చేసిన కానిస్టేబుల్ రఫిక్... కానిస్టేబుల్ రఫిక్ ని డికొట్టి పరారైన బుల్లెట్ బైకిస్టులు... కానిస్టేబుల్ రఫిక్ తలకు, ముక్కుకు తీవ్ర గాయం... తీవ్ర గాయంతో విరిగిపోయిన ముక్కు పరిస్థితి విషమంగా ఉండడతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు... చెన్గోముల్ గ్రామ శివారులో ఓ ఏఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు,హెూంగార్డు ప్రమాద ఘటన స్థలంలో ఉన్న బుల్లెట్ బైకిస్టుని పట్టుకొలేక పోయిన వైనం... ఘటన జరిగి మూడు రోజులైన ప్రమాదం జరిపి పారిపోయిన బుల్లెట్ బైకిస్టులను ఇప్పటివరకు పట్టుకోకపోవడంపై పోలీసులపై విమర్శలు.

## జిల్లా ఆస్పత్రిలో పోలీస్ అవుట్ పోస్టు త్వరలో ప్రారంభం....

### -పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నందు భద్రత కారణాల దృష్ట్యా త్వరలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తున్నామని ఏసిపి గజ్జి కృష్ణ తెలిపారు. శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని సందర్శించి, పోలీస్ అవుట్ పోస్ట్ కి కావలసిన స్థల పరిశీలన చేశారు. అనంతరం ఆస్పత్రిలో రక్త పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సిఐలు అనిల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఐదు వేల మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ .



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : నందిగామ లో పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో వినూత్నంగా తొమ్మిది రకాల విత్తనాలతో తయారు చేయించిన 5 వేల మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ,ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందిగామ మున్సిపల్ కమిషనర్ రమణ బాబు, సిఐ వైవియల్ నాయుడు, ఎండిఓ శ్రీనివాస్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మందడపు సీతారామయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ తొర్లపాటికోటేశ్వరరావు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా నందిగామ పట్టణంలో మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఈ సంవత్సరం వినూత్నంగా అటవీ వనరులైన సహజమైన 9 రకాలవిత్తనాలచే విగ్రహాలు తయారు చేయించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే వలసిన బాధ్యత మనందరి పైన ఉందని, పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే వచ్చే విపత్తులు ఎలా ఉంటాయో గత వారం నుంచి మనం చూస్తున్నామని, పకృతి ని మనం కాపాడితే అది తిరిగి మనల్ని కాపాడుతుందని తెలిపారు. అనంతరం సిఐ వైవిఎల్ నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక చవితి ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ ని వక్తలు అభినందించారు.

## వినాయక మండపాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్ లో అనుమతులు తీసుకోవాలి.....

### –పెద్దపల్లి లో మిని ట్యాంక్ బండ్ ను పరిశీలించిన సీపీ....

### – పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్.....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం .శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ లతో కలిసి పెద్దపెల్లి పట్టణంలో పర్యటించి, వినాయక నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించి మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించి, నిమజ్జనం రోజు క్రేన్స్ ను ఎక్కడ ఏర్పాటు చేయాలి, నిమజ్జనానికి వచ్చే వాహనాల రూట్ ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనర్ పోలీస్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ల వారీగా కూడా పీస్ కమిటీ, మండపాల నిర్వాహకులతో కోఆర్డినేషన్ సమావేశాలు డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి, తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఆన్లైన్ నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, కమిషన్ పరిధిలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలుస్తుందని , నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. అదేవిధంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన అల్లాలను దృష్టిలో పెట్టుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శు క్రవారం కావున ముస్లిం సోదరులు నమాజ్ కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలో భాగంగా, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండపాల వద్ద ఎలాంటి డీజేలకు పర్మిషన్ లేదని భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపెల్లి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ని సందర్శించి, వినాయక మండప నిర్వాహకులతో మాట్లాడారు. సిపి వెంట పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని దెబ్బ తీసే విధంగా పండుగలు జరుపుకోకూడదు....

### -అదనపు కలెక్టర్ జి.శ్యాం ప్రసాద్ లాల్....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ :పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా పండుగలు జరుపుకోకూడదని అదనపు కలెక్టర్. జి.శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ద్వారా ఏర్పాటుచేసిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పూర్వకాలంలో పసుపు ముద్దలతో తయారుచేసిన గణపతులను పూజించేవారని, ఆ తరువాత మట్టితో తయారుచేసిన గణపతులను ఇంట్లో పెట్టుకొని పూజించేవారు, కానీ ఇప్పుడు రకరకాల రంగులతో రసాయనాలతో కూడిన గణపతులను పూజిస్తూ, పర్యావరణానికి హాని కలిగిస్తున్నామని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజిస్తూ, పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా కోరారు. అనంతరం ఆదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి కార్యాలయ సిబ్బందికి మట్టి గణపతులను అందించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇ.ఇ.బి. బిక్షపతి, ఎ.ఇ. వీరేష్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు పశువుల దాన పంపిణీ

### 150 పశువులకు వైద్య పరీక్ష నిర్వహించి మందులు పంపిణ



రేపల్లె సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మండలంలోని రావిఅనంతవరం గ్రామం లో వరదలకు దెబ్బ తిన్న వరద ప్రభావిత ప్రాంతాలైన రేపల్లె మండలం లో పెనుముడి పల్లెపాలెం మరియు రావిఅనంతవరం లోని పాడి పశువులు రైతులు కు పశుసంవర్ధక శాఖ వారి ద్వారా టి ఎం ఆర్ దాణా ను రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ చేతులు మీదగా పాడి రైతులుకు 2 టన్నులు దాణా పంపిణీ చేయటం జరిగింది.. అదేవిదంగా 150 పశువులకు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి మందులు అందిచటం జరిగింది అని తెలియచేసారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎటువంటి అనారోగ్యం కలిగిన వెంటనే డాక్టర్లను సంప్రదించాలని ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమం ని కి జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్. యం హనుమంతురావు , రేపల్లె సహాయ సంచాలకులు డాక్టర్. బెల్లంకొండ. నాంచారయ్య , రేపల్లె మండలం పశువైద్యాధికారి డాక్టర్. ఎ. ప్రవీణ్ కుమార్ , ఎల్ ఎస్ ఎ వెంకటేశ్వరావు , రత్నం , ఏ హెచ్ ఎ, పశువైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా

### మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో అమ్మ పరివార్ ఆశ్రమం లో నీసహాయక పిల్లలకి అన్నదానం.....




రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్ ల చిన్న కుమార్తె రేవ ఠాకూర్ పుట్టినరోజు పురస్కరించుకొని, స్థానిక అమ్మ పరివార్ ఆశ్రమం లో నీసహాయక పిల్లలకి అన్నదానం చేయడం జరిగింది.అనంతరం వారు



మాట్లాడుతు, ఈ రామగుండం ప్రజల ఆశీర్వాదంతో మక్కాన్ సింగ్ ఎమ్మెల్యే గా గెలవడం జరిగింది, అలాగే గెలిసిన రోజు నుండి ఈ ప్రాంతం అభివృద్ధి కోసమే కష్టపడటం జరుగుతావుంది. అలాగే ఈ రోజు చిన్న పాప రేవ ఠాకూర్ పుట్టినరోజు, ఈ పుట్టినరోజు తనని మీరందరు ఆశీర్వదించాలని, రామగుండం ప్రజల ఆశీర్వదలు ఎల్లప్పుడూ ఉండాలని కోరడం జరిగింది.

## నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైనదికాదు మొగిలి గంగాధర్ గౌడ్



ఆత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఆత్మకూరు శివారులో 221సర్వే నెంబర్ లో 3 ఎకరాల 27గుంటల భూమిని తాను కబ్జా చేసినట్లు కొందరు చేస్తున్నారు ఇలాంటి నిజం లేదని మాజీ సర్పంచ్ మొగలి గంగాధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆత్మకూరు శివారులో సర్వేనెంబర్ 221 లో మూడు ఎకరాల 27 గుంటల భూమిని 2011లో ఐదుగురు పట్టాదారులతో భూమిని విక్రయించడం జరిగింది. 2011నుంచి ఇప్పటి వరకు నేను భూమి మొఖాలో ఉండిసాగుచేస్తున్నాను..ఇప్పుడు కొందరు వ్యక్తులు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ భూమిని మొగిలి గంగాధర్ గౌడ్ కబ్జా చేసిందని ఆరోపణలు చేస్తున్నారు. నేను



చట్టపరంగానే ఉన్న ఎలాంటి కబ్జాలకు పాల్పడలేదని మొగిలి గంగాధర్ గౌడ్ తెలిపారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరంగా తాను చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ




చొప్పదండి,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రజలకు 150 మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి రాజేష్ పవార్, కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, కొల్లూరి జితేందర్, చింతల రవి, సభ్యులు పెద్ది లక్ష్మికాంతం, వల్లాల జగన్, దూస రాము,సిరిపురం రాజు, తొడుపునూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## డిఎంఆర్ఎం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం దేశాయ్ ప్రకాష్ రెడ్డి సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా మొదటి గురువు తల్లిదండ్రులు ఆ తర్వాత తమకు ఉపయోగపడే విషయాలు భవిష్యత్తుకు దారి చూపగలిపిన వారు ఎవరైనా గురువులే పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు బోధించేవారు అందరూ ఉపాధ్యాయులే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి క్రమశిక్షణ భావంతో కొత్త విజ్ఞానాన్ని పురోగతిని పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్ది ప్రపంచాన్ని పరిచయం చేసే వ్యక్తి ఒక ఉపాధ్యాయుడే కాబట్టి విద్యార్థులకు కొత్త తరాన్ని పరిచయం చేయాలని ఉపాధ్యాయులకు కోరారు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది తదనంతరం దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళావతమ్మ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఈరోజు మనం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాము ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం ఉపాధ్యాయురాలు పద్మమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్య ద్వారానే ఆ లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. తదనంతరం ఉపాధ్యాయులు ఎన్ రాములు మాట్లాడుతూ ఒక విద్యార్థి విజయం వెనక తల్లిదండ్రుల పాత్ర కన్నా గురువుల బాధ్యతే ఎక్కువగా ఉంటుందని ఒక లక్ష్యం కోసం విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది సంఘానికి పరిచయం చేసే వ్యక్తి ఒక ఉపాధ్యాయుడనని అన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ స్కూల్ ఉపాధ్యాయురాలు ఆనందలక్ష్మి హరిత జ్యోతి శ్రావణి మాసం బి శ్రీలత తదితరులు పాల్గొన్నారు

## రామగుండం ఎన్టిపిసి లో ఘనంగా జరుపుకున్న ఉపాధ్యాయ దినోత్సవం...



రామగుండంసెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రామగుండం:సెప్టెంబర్ 06. రామగుండం 5 సెప్టెంబర్ 2024 తెలంగాణ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాకతీయ ఫంక్షన్ హాల్‌లో గురువారం మెంటర్స్ డేని జరుపుకుంది. సంస్థలోని మెంటార్-మెంటీ సంస్కృతికి అంకితం చేయబడింది. ముఖ్య అతిథిగా రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, నేతృత్వంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కి ఘన నివాళులర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రామగుండం ఎ. కె.త్రిపాఠి, జనరల్ మేనేజర్ తెలంగాణ సంజీబ్, జనరల్ మేనేజర్ తెలంగాణ కె.సహా , అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు, ఇతర విభాగాల అధిపతులు, కొత్తగా చేర్చబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైనీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మన జీవితాల్లో మార్గదర్శక వ్యక్తులుగా, మన మార్గాన్ని రూపొం దించడంలో సహాయపడే ముఖ్యమైన పాత్రను వివరించారు . వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాల మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని కొనసాగించడం




యొక్క ప్రాముఖ్యతను ఆయన మరింత వివరించి చెప్పారు. ప్రతి ఒక్కరూ పనిలో లేదా, ఇంట్లో అయినా తమ పూర్తి దృష్టిని చేతిలో ఉన్న పనిపై ఇవ్వాలని కోరారు. అనంతరం కేదార్ రంజన్ పాండు ఎన్టీపీసీ సంస్థలో కొత్త ఎగ్జిక్యూటివ్‌ల సజావుగా ఏకీకరణను సులభతరం చేస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు . విలువైన సహకారం అందించిన మార్గదర్శకులను ముఖ్య అతిథి సత్కరించారు. ఉత్సవాలకు జోడిస్తూ, మెంటర్లు, మెంటీలు, కొత్తగా చేరిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైనీలచే సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శిం చబడింది, ఈ సందర్భంగా మొత్తం స్ఫూర్తిని పెంచింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అన్ని విభాగాల



జనరల్ మేనేజర్ లు , హెడ్ ఆఫ్ హెచ్ఆర్, హెచ్ ఓ డి లు , మెంటర్లు, మెంటీలు, ఇతర ఎగ్జిక్యూటివ్‌లతో సహా సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొన్నారు.

## సమాజం పట్ల మానవత్వం దాతృత్వ గుణం కలిగి ఉండాలి

### ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత




రేపల్లె సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : సమాజం పట్ల మానవత్వం దాతృత్వం కలిగి ఉండి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆక్స్ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ విజయభాస్కర రెడ్డి అన్నారు . శుక్రవారం గుంటూరు బృందావన్ గార్డెన్ లో ఉన్న ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం అందించేందుకు నిత్యవసర వస్తువులను సిద్ధం చేశారు. నిత్యవసర వస్తువులను విజయవాడలోని మధురానగర్, సింగ్ నగర్, దేవినగర్ లలో వరద బాధితులకు నిత్యాసరస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ వరద బాధితుల గాధలు వింటుంటే మనసు చెల్లించబోతుందన్నారు కొన్ని ప్రాంతాలకు నీళ్లు ఉన్న కారణంగా తమ సిబ్బంది వెళ్లలేకపోయిందని కొంతవరకు మాత్రమే వెళ్లి నిత్యవసర వస్తువులు బన్నులు అందించడం జరిగిందన్నారు దీనికి సహకరించిన మా పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి దాతృత్వం కలిగిన సిబ్బంది తమకు ఉండటం ఎంతో అదృష్టమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అమీనా ఉపాధ్యాయులు బి మనోజ్ పి శ్రీనివాసరావు మనోహర్ చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు



# వరధ బాధితులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తాం

రేపల్లె సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వరద బాధితుల కోసం కంటి మీద కునుకు లేకుండా రాత్రి పగలు ఇక్కడే ఉన్నా... మీకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా చర్యలు తీసుకుంటున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి భరోసా ఇచ్చారు. భట్టిప్రోలు, రేపల్లె మండలాలలోని లంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. లంక గ్రామాలలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ వాహనం చూడగానే గ్రామస్తులు అక్కడకు చేరుకుని చేతులెత్తి దండం పెట్టారు. మీరు అందించిన సహాయం వెలకట్టలేనిదంటూ గ్రామస్తులు పొగడ్తలతో ముంచెత్తారు. దేవునితో సమానంగా మాకు సహాయం చేస్తున్నారంటూ దండం పెట్టిన లంక గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకృతి వరదతో ముంచితే దేవుడిలా మాకు సహాయక చర్యలు అందించారని చేతులెత్తి మొక్కారు. వరద ముంపుతో నిరాశ్రయులైన మాకు కొండంత అండగా నిలిచి ఆహార పదార్థాలు, మినరల్ వాటర్ సమృద్ధిగా ఇచ్చి ఆదుకున్నారని కలెక్టర్ ను ప్రశంసించారు. గతంలో ఎన్నో వరదలు చూశాము, అధికారులు సక్రమంగా స్పందించేవారు కాదు, ఇప్పుడైతే అలాంటి పరిస్థితి కనిపించ లేదని గ్రామస్తులు పదే పదే చెప్పారు. ప్రస్తుతం అత్యంత వేగంగా సహాయం అందుతుందని అడుగడుగునా గ్రామస్తులు నిరాజనం పలికారు. ఏ కలెక్టర్ చేయలేనంతగా సహాయక చర్యలు గొప్పగా చేశారని వందల మంది గొంతుకలు గల మెత్తాయి. ఇప్పుడైతే సర్వం కోల్పోయిన వారిని ఆదుకుంటామంటూ భరోసా ఇవ్వడం మాకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపిందని గ్రామస్తులు తెలిపారు. సేవకుల్లా యంత్రాంగమంతా మీకోసం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రేషన్ షాప్ వద్ద నిత్యవసర సరుకులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆధార్, రేషన్ కార్డులు వరదలో కొట్టుకు పోయాయని చింతమోటు గ్రామస్తులు కలెక్టర్ కువిన్నవించారు. స్పందించిన కలెక్టర్ రేషన్ కార్డు లేని 20 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఐదెకరాలలో జామ తోట వేశానని, ఈ క్రాప్ లో నమోదు కాలేదని కౌలు రైతు చెప్పడంతో తక్షణమే నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. పశువులకు దాణా లేక ఇబ్బందులు పడుతున్నామని



పశుపోషకులు కలెక్టర్ కు వివరించారు. బాపట్ల జిల్లాలో 90 రైస్ మిల్లులు ఉండగా వారితో మాట్లాడి 20 టన్నుల పశువుల దాణా కింద తౌడు అందిస్తామని చెప్పారు. అది గాకుండా సంగం డెయిరీ నుంచి ఒక్కొక్కరికి 25 కేజీలు చొప్పున పశువుల దాణా వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. గృహాలు నష్టపోయిన వారికి తక్షణమే పరిహారం అందిస్తామని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. గృహం పూర్తిగా నష్టపోతే రూ.1,25,000లు పరిహారం వస్తుందన్నారు. పెదలంకలో 427 కుటుంబాలు ఉండగా, 1276 మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారని నష్టపోయిన కుటుంబాలకు సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. మీ అందరికీ నాణ్యమైన భోజనం, తాగునీరు, అల్పాహారం, కేకులు, బిస్కెట్లు వచ్చాయా అంటూ ఆరా తీశారు. పోలేరు వద్ద మురికివాగు దిగువకు వెళ్లకుండా మట్టితో పూడ్చడంతో వరద నీరు గ్రామం నుంచి బయటకు వెళ్లడం లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. తక్షణమే తొలగించాలని ఆర్డీవోను ఆదేశించారు. భారీ వర్షాలు వరదతో ఈనెల పింఛన్ 33 మందికి రాలేదని లబ్ధిదారులు విన్నవించడంతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతోనే యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఓలేరు పల్లెపాలెంలో కృష్ణానది వరద ప్రవాహంతో 50 మీటర్ల వెడల్పున 50 ఎకరాలు కోతకు గురయ్యాయని గ్రామస్తులు తెలిపారు. కోతకు గురైన భూములను పరిశీలించారు. నది ఒడ్డున పూర్తిగా దెబ్బతిన్న వల్లభనేని నాంచారమ్మ నాగేశ్వరరావు గృహాన్ని పరిశీలించారు. ఆ కుటుంబానికి తక్షణమే నివేశ స్థలం కేటాయించాలని తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. దెబ్బతిన్న మొక్కజొన్న, బొప్పాయి తదితర పంటలను ఆయన పరిశీలించారు. నష్టపోయిన వారందరికీ పరిహారం వస్తుందని భరోసా ఇచ్చారు లంకలోని గ్రామస్తులకు అంటువ్యాధులు సంక్రమించకుండా వైద్యాధికారులు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రేపల్లె మండలం పెనుమూడి వారధి పక్కనే ఉన్న పల్లెపాలెంలో పర్యటించారు. పల్లెపాలెంలో పూర్తిగా నేలకొరిగిన సుబ్బారావు సుజాత గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నష్ట పరిహారం ఇస్తామని, నూతన గృహ నిర్మాణానికి నగదు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. పైపులైన్ ద్వారా వచ్చే తాగునీటిని కాచి వడ కట్టుకొని తాగాలని సూచించారు. డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తెలిపారు. బోట్లు, వలలు దెబ్బతిన్న వారికి పరిహార చెల్లిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆర్డీఓ హేలా షారోన్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

# డిసెంబర్ 17న విజ్ఞాన్‌లో అంతర్జాతీయ సదస్సు.




పొన్నూరుసెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 17 నుంచి రెండు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్, అపారి పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ ఇనిస్టిట్యూట్స్) మరియు యూరోపియన్ ప్లాంట్ హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా : రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్" అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అపారి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్, ఇక్రిశాట్ డైరక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలైన్ డీఆరోస్ హుగెస్, ఐసీఆర్‌ఏఎఫ్ వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీ డైరక్టర్ జనరల్ డాక్టర్ రవి ప్రభు, అంగ్రూ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి, డాక్టర్ వైఎస్ఆర్‌హెచ్‌యూ వైస్ చాన్సలర్ డాక్టర్ కే.గోపాల్, పీపీఏఐ ప్రెసిడెంట్ డాక్టర్ బీ.శరత్‌బాబులు విచ్చేస్తున్నారని తెలియజేసారు. ఈ కాన్ఫరెన్స్‌లో అగ్రి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్స్ అండ్ పబ్లిక్ ప్రైవేట్ ఫార్మర్ పార్టనర్‌షిప్ ఫర్ ప్లాంట్ హెల్త్, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఐవోటీ ఫర్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, ప్లాంట్ హెల్త్ అడ్వోకసీ ఇన్ ఆసియా, చేంజింగ్ పెస్ట్ సినారియో, ఎపిడిమాలజీ, ఫోర్‌కాస్టింగ్ అండ్ మోనిటరింగ్ ఇన్ రిలేషన్ టు క్లైమేట్ చేంజ్ అనే ఇతివృత్తంతో ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశుమందిర్ లో ఆకట్టుకున్న సైన్స్, గణిత విజ్ఞాన మేళా

## విద్యార్థుల ప్రదర్శనను తిలకించిన మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : అమరచింత లోని శ్రీ సరస్వతీ శిశు మంది ర్ లో శుక్రవారం గద్వాల వనపర్తి అమరచింత విద్యార్థులు ప్రదర్శించిన గణిత జ్ఞాన, విజ్ఞాన మేళా పలువురిని ఆకట్టుకుంది. వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల శ్రీ సరస్వతీ శిశు మంధీర్ విద్యార్థులు వివిధ రకాల వినూత్న గణిత సైన్స్ లలో ప్రయోగాలు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్ర నాథ్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జ్ఞాన విజ్ఞాన మేళాలను అమరచింత మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ వీక్షించి చిన్నారులు ప్రదర్శించిన ప్రయోగాలను అడిగి తెలుసు కున్నారు. జ్ఞాన, విజ్ఞాన మేళాలను సందర్శిం చడానికి పట్టణంలోని వివిధ ప్రవేట్ పాఠశాల విద్యార్థులు ప్రయోగాలను తిలకించారు .అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు మండల విద్యాధికారి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన చారి లక్ష్మి మాతాజీ,జిల్లా విభాగ్ సూర్య నారాయణ,కమిటీ సోజన్య లక్ష్మా రెడ్డి,అధ్యక్షులు తాటికొండ విజయ్,కార్యదర్శి ఉషన్న, ప్రభంద కారిని సభ్యులు మెర్వ రాజు,సత్యనారాయణ,నారాయణ,బాలస్వామి, రాములు విభగ్ సందేశ్ రాజ్ మల్లేష్ పూర్వ విద్యార్థి న్యూమరాలజిస్ట్ రమేష్ నాయక్ జన్ను నాగరాజు రెండు జిల్లాల శ్రీస రస్వతి శిశుమందిర్ ఆచార్యులు.మాతాజీ లు తదితరులు పాల్గొన్నారు.




# నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

## విజయవాడ ప్రజలపై గణనాధుని ఆశీస్సులుండాలి



కనిగిరి సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వినాయక చవితి పండుగ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో నిరాశ్రయులైన ప్రజలు త్వరగా కోలుకోవాలని గణనాదున్నికోరుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఎదురవుతున్న విఘ్నాలన్నీ తొలగిపోయి, ప్రజలందరికీ విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో మరింత అభివృద్ధి చెందాలని ఆయన అభిలాశించారు

# ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఇన్‌సైట్ అవార్డును అందుకున్నా రామగుండం ఎన్టీపీసీ....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రామగుండం క్లీన్ ఎనర్జీ మినిస్టీరియల్ రామగుండం నుండి ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఇన్‌సైట్ అవార్డును అందుకుంది, 6 సెప్టెంబర్ 2024 రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు నేతృత్వంలో, క్లీన్ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఎనర్జీ మేనేజ్‌మెంట్ ఇన్‌సైట్ అవార్డుతో సత్కరించబడింది. ఇంధన మంత్రిత్వ శాఖ.ఈ గుర్తింపు 2024 ఎనర్జీ మేనేజ్‌మెంట్ లీడర్‌షిప్ అవార్డ్స్ ప్రోగ్రామ్‌లో భాగం, ఇది ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను ప్రదర్శించే సంస్థలను గుర్తింపు చేస్తుంది. ఐ ఎస్ ఓ 50001 ప్రమాణానికి ధృవీకరించబడిన ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను అమలు చేయడం వల్ల కలిగే విభిన్న ప్రయోజనాలపై రామగుండం ఎన్టీపీసీ యొక్క ఇన్‌సైట్‌ఫుల్ కేస్ స్టడీని ఈ అవార్డు గుర్తించింది. ఎన్‌టిపిసి రామగుండం ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను దాని ప్రస్తుత వ్యాపార ప్రక్రియలలో విజయవంతంగా ఎలా అనుసంధానం చేసిందో, మరింత సమర్థవంతమైన వనరుల నిర్వహణ, స్థిరమైన ఇంధన పొదుపు మరియు శక్తి పనితీరులో నిరంతర మెరుగుదలకు దారితీసిందని కేస్ స్టడీ ప్రదర్శించింది. క్లీన్ ఎనర్జీ మినిస్టీరియల్, 29 సభ్య ప్రభుత్వాలు, 21 భాగస్వామ్య దేశాలతో కూడిన గ్లోబల్ ఫోరమ్, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది, ఉత్తమ అభ్యాసాలను పంచుకుంటుంది, ప్రపంచ క్లీన్ ఎనర్జీ ఎకానమీకి మారడానికి మద్దతు ఇస్తుంది.రామగుండం ఎన్టీపీసీ యొక్క కేస్ స్టడీ కార్యాచరణ సామర్థ్యం, స్థిరత్వాన్ని సాధించడంలో శక్తి నిర్వహణ పాత్రపై అంతర్దృష్టులను అందించడం ద్వారా ఈ మిషన్‌కు విలువైన సహకారంగా పనిచేస్తుంది. కేదార్ రంజన్ పాండు, ఈ గుర్తింపుకు కృతజ్ఞతలు తెలుపుతూ, “ఈ అవార్డు సుస్థిరత ఆని ఈ కార్యాచరణ శ్రేష్ఠతకు మా నిబద్ధతకు నిదర్శనం, ఐ ఎస్ ఓ 50001ని స్వీకరించడం ద్వారా, మేము ఇంధన వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి , పరిశుభ్రమైన, పచ్చని భవిష్యత్తుకు దోహదపడే దిశగా ముఖ్యమైన చర్యలు తీసుకున్నాము అని అన్నారు.మా అభ్యాసాలను గ్లోబల్ ఎనర్జీ కమ్యూనిటీతో పంచుకోవడం మాకు గర్వకారణంగా ఉంది అని అన్నారు. ప్రశంసలు ఇంధన నిర్వహణలో అగ్రగామిగా ఉన్న రామగుండం ఎన్టీపీసీ యొక్క స్థానాన్ని బలపరుస్తుందనీ, మరింత స్థిరమైన ఇంధన ప్రకృతి దృశ్యం కోసం ప్రపంచ అత్యుత్తమ పద్ధతులకు అనుగుణంగా దాని అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుందనీ, ప్రస్తుతం ఎన్‌టీపీసీ రామగుండంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, 10 మెగావాట్ల గ్రౌండ్ సోలార్ ఉన్నాయనీ తెలిపారు.

# పంట నమోదును తనిఖీ చేసిన జిల్లా ఏవో ఉమామహేశ్వరమ్మ



నార్పల సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మండలంలోని నడిమి దొడ్డి, కేశేపల్లి గ్రామాల్లో పంట నమోదును జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. పంట సాగుచేసిన రైతులందరూ ఈనెల 15 లోపు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రాప్ చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని స్థానిక రైతులకు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చిన్న వీరస్వామి, నడిమిదొడ్డి ఆర్బికే ఇంచార్జ్ రాజశేఖర్, కేశేపల్లి ఆర్బికే ఇన్చార్జ్ మహేంద్ర, రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు



నార్పల సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మండలం పరిధిలోని బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మహేంద్ర నాథ్, డాక్టర్ హాజీర ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలను ఆప్తాల్మిక్ ప్రసాద్ నిర్వహించారు.150 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, 20 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని నిర్ధారించారు. కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, హెల్త్ సూపర్వైజర్ శ్రీరాములు, అనసూయమ్మ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించండి. పెన్షన్ 25000 ఇవ్వాలి.....

## -కాంగ్రెస్ ప్రభుత్వ వాగ్దానం నెరవేర్చాలి....

## -తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్....




రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని కేసుల్లో పోలీస్ స్టేషన్లో నిర్బంధాలు జైలు జీవితం గడిపినఉద్యమకారులను గుర్తించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయించి, నెలకు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు తోడేటి శంకర్ గౌడ్,బొడ్డు రవీందర్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల వాగ్దానాల్లో 13 పథకాలను చేర్చిందని అన్నారు. ఆరో గ్యారంటీ లో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తామని, నెలకు 25వేల రూపాయల పెన్షన్ తో పాటు రైల్వే, ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, హెల్త్ కార్డు అందిస్తామని వాగ్దానం చేసి, ప్రభుత్వ ఏర్పడి 10 నెలలు అవుతున్న తెలంగాణ ఉద్యమ కారులను మర్చిపోయి ఆ ఊసే ఎత్తడం లేదని వారుఆరోపించారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఆమరణ దీక్ష,సకల జనుల సమ్మె, రోడ్లపై ధర్నాలు ఆందోళనలు వంట వార్పు తదితర ఉద్యమ పోరాటంలో పాలు పంచుకుని, రామగుండం నియోజకవర్గం 119 నియోజక వర్గ పోరాటాల్లో కంటే ప్రధమ స్థానంలో ఆదర్శంగా నిలిచి, రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ పోరాటాలకు నాంది పలికిన రామగుండంలోని ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చి, 250 గజాల స్థలంతో పాటు,ఇంటి నిర్మాణం కోసం పది లక్షలు,ప్రతినెల పెన్షన్ 25000, హెల్త్ కార్డు, రైల్వే, బస్సు ఉచిత పాస్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ఉద్యమకాలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని, వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం నియోజకవర్గ ఉద్యమకారులు తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్ ,నూతి తిరుపతి, నీలం బిక్షపతి, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.





పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పర్యావరణ రక్షణ కొరకు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలో మట్టి గణపతి విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాల రమేష్ బాబు విశిష్ట అతిథిగా జాగర్లమూడి సుధీర్, కర్ర మహేష్, చల్లపల్లి సోమరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ పొన్నూరు పుర ప్రజలు అందరూ మట్టి విగ్రహాలని వాడండి పర్యావరణాన్ని కాపాడండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్, సంస్థ సభ్యులు భాస్కర్ గోపి, రామకృష్ణ, శ్రీను విజయకుమార్ ,మణి వర్మ ,పద్మజ ,నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కట్టూరు కొయిదా టేకుపల్లి గ్రామాలకు గ్యాస్ సిలిండర్లు సప్లై చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు






వేలేరుపాడు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కట్టూరు కోయిదా గ్రామాలకు అడిగిన వెంటనే గ్యాస్ సిలిండర్లు పంపించాడు..ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వేలేరుపాడుబీనిండు గోదావరి జోరు వానలో కూడా మారుమూల గ్రామాలు ఐన కోయిద టేకుపల్లి గ్రామాలలో రెండు రోజుల క్రితం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్థానిక అధికారులతో కలిసి కూరగాయలు బియ్యం పంపిణీ చేయడం జరిగింది.గ్రామాలలో ఉన్న గ్రామస్తులు గోదావరి వరదల వల్ల రోడ్లు మునిగిపోయాయి.తుఫాన్ కారణంగా కట్టెలు కూడా తడిచిపోయాయు.వంట వార్పు చేసుకోవడానికి గ్యాస్ సిలిండర్లు కూడా అందుబాటులో లేవు అని తమకు గ్యాస్ సిలిండర్లు పంపించాలి అని గ్రామస్తులు ఎమ్మెల్యే ను కోరడం జరిగింది.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్థానిక అధికారులు మరియు కూటమి నాయకులతో చెప్పాగా మరుసటి రోజు లాంచీలో గ్యాస్ సిలిండర్లు ఆ గ్రామాలకు పంపించడం జరిగింది.అదేవిధంగా గ్రామాల్లో కూడా శానిటేషన్ పనులు అధికారులు చేయించడం జరిగింది.ఇంతమంది ఎమ్మెల్యే లు వేలేరుపాడు మండలానికి వచ్చారు కానీ టేకుపల్లి గ్రామానికి మొట్టమొదటి సారిగా చిర్రి బాలరాజు రావడం అడిగిన వెంటనే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయడం చాలా బాగుంది అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పని తీరు కి గ్రామస్తులు అభినందనలు తెలిపారు..

# నియోజవర్గంలోని ఎంపీడీవోలు, వెటర్నరీ వైద్యులు, ఉపాధి హామీ సిబ్బందితో గోశాలల నిర్మాణం కొరకు రివ్యూ మీటింగ్







కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, వెటర్నరీ వైద్యులు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో గోశాలలు నిర్మించుకోవడానికి రైతులకు అధిక మొత్తంలో సాంక్షన్లు ఇచ్చి గోశాలలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశువుల నివాసం కోసం రైతులు తాటాకు ఆకులతో పాకలు నిర్మించడం జరుగుతుందని దీనివల్ల ప్రతి సంవత్సరం తాటిఆకులు మార్చడానికి ఎక్కువ ఖర్చు పెట్టి రైతుల నష్టపోతున్నారని అదే విధంగా అగ్ని ప్రమాదాల బారిన పడి పశువులు చనిపోతున్నాయని కారణంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన గోకులం షెడ్లు జగ్గంపేట నియోజకవర్గంలో అధిక మొత్తంలో నాలుగు మండలాల్లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి శాంక్షన్ తీసుకువస్తానని దీనికి ఎంపీడీవోలు, వెటర్నరీ వైద్యులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది రైతులకు అన్ని విధాలా సహాయం అందిచాలని ఈ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి, గోకవరం, కిర్లంపూడి మండలాలకు సంబంధించి అధికారులు, వెటర్నరీ వైద్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : సెప్టెంబర్ 2 సోమవారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ను జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ భారీ స్థాయిలో ప్రారంభించారు.ముందుగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి సోమవారం జగ్గంపేటలో నిర్వహించాలి అని అనుకున్నారు. కానీ సోమవారం నాడు మిత్రపక్ష టిడిపి అన్నా క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు కనుక ప్రజలకు ఉపయోగపడేలా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ను మరో రోజుకు మార్చాలని నిర్ణయించడం జరిగింది. దానికి అనుగుణంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం నిర్వహించాలని నిర్ణయించుకోవడం జరిగింది. ప్రతి మంగళవారం జగ్గంపేట టౌన్ లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తామనీ తెలిపారు..

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పంపిణీ.



పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో శుక్రవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా, శ్రీధర్ తాళ్లపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు పోకల వెంకట నరసయ్య గ్రామపంచాయతీకి బ్లీచింగ్ పౌడర్ అందించారు.అకాల వర్షాల నేపథ్యంలో గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రభలకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకొనుటకు జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు సేవా కార్యక్రమాలలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు అన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం..
## పర్యావరణాన్ని కాపాడుదాం..!!

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!





వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మట్టి గణపతులను పూజిస్తూ.. పర్యావరణాన్ని కాపాడుదాం అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ పిలుపునిచ్చారు. రేపు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయకులను పూజిస్తే పర్యావరణానికి హితమని మంచి ఉద్దేశంతో.. మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు వికారాబాద్ పట్టణంలోని న్యూ గంజ్ హనుమాన్ మందిర్ దగ్గర మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది రామకృష్ణ, మహిపాల్ ఆర్పి పద్మ, స్థానికులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన మూడు విద్యుత్ స్తంభాలు ఓ తాడి చెట్టు

రేపల్లె సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఈదురుగాలులకు రాంబట్లపాలెంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి మరి ఈదురు గాలులకు తాడిచెట్టు కరెంట్ లైన్ మీద పడడంతో మూడు కరెంటు స్తంభాలు ఒక తాడి చెట్టు నేలకొరిగాయి కావున రాంబట్లపాలెం మీదుగా వెళ్లేవాళ్లు చూసుకొని వెళ్ళవలసిందిగా తెలియజేయస్తునారు

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



నార్పల సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త శ్రీదేవి పౌష్టికాహార వారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లులు, గర్భవతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. చిన్నారులకు పౌష్టికాహారం అందించడం వల్ల వారిలో శారీరక, మానసిక ఎదుగుదల ఉంటుందని, అప్పుడే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

## ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో
## ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ...





రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ :స్థానిక రామగుండం కార్పొరేషన్ 46వ. డివిజన్ కాకతీయ నగర్, నర్స్ క్వాటర్స్ నందు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మెలుగూరి మహేష్ ఆధ్వర్యంలో... డివిజన్ మహిళలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగగా, ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, మహిళలకు మట్టి వినాయకులను తన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ , పీఓపీ వినాయక విగ్రహాల వలన జలకాలుష్యం పెరిగి, జల చరాలు చనిపోతున్నాయని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, పూర్వకాలంలో ప్రజలు మట్టి వినాయకులను పూజించి చెరువులు, కుంటలు, నదులను కాలుష్యం బారిన పడకుండా కాపాడుకున్నారని, ప్రస్తుతం ప్రజలందరూ మట్టి వినాయకులనే పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, నాగుల శివకుమార్, కుమ్మరి నాగార్జున, సుందిళ్ల సూర్య, పొడిషెట్టి మణిదీప్, అరక సాయి,లలిత్ మొగిలి, గాజుల సతీష్, స్థానికులు జేమ్స్ రెడ్డి, రత్న మధు, అబ్బోజు శ్రీదేవి, పెద్ది స్వప్న, ఎలుకలపెల్లి విజయ, మొగిలి లలిత, ఆడెపు కుమారి, ములుకుంట్ల విజయ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 100 డయల్ సమాచారం మేరకు ఆత్మహత్య
## చేసుకోవాలన్న ముగ్గురిని కాపాడిన విషయం



నార్పల, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరప్ప కట్ట కింద అంబేద్కర్ నగర్ నందు నివాసం ఉన్న చైత్ర అనే మహిళ తన ఇద్దరు బిడ్డలతో కలిసి ఈరోజు సాయంత్రం 4.20 ప్రాంతంలో ఎంజీఎం స్కూలు గ్రౌండ్ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకోవాలని వెళ్ళగా 100 డయల్ సమాచారం మేరకు హిందూపురం టూ టౌన్ పోలీస్ వారు వెంటనే అక్కడికి వెళ్లి వారిని రక్షించడం జరిగినది.

# గణేష్ నిమజ్జనోత్సవాలు శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి....

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గణేష్ నిమజ్జనోత్సవాలు ఈ ఏడు మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కార్పొరేటర్లు , కో ఆప్షన్ సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖలు , ప్రభుత్వ రంగ సంస్థలు అధికారులు , ఉత్సవ కమిటీ ప్రతినిధులతో శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గణపతి



నవరాత్రులు ప్రారంభం అవుతున్న శనివారం నుండే పండుగ వాతావరణం కనిపించేలా నగరంలోని అన్నీ కూడళ్లను రంగు రంగుల సిరీస్ బల్బులతో అందంగా అలంకరించాలని అన్నారు. ఆయా సంస్థలు తమకప్పగించిన అన్ని పనులను సకాలంలో బాధ్యతాయుతంగా నిర్వర్తించి, ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. నిమజ్జనం రోజున గోదావరి బ్రిడ్జ్ , ప్రధాన చౌరస్తా లలో అదనపు లైటింగ్ కు అవసరమైన అదనపు ట్రాన్స్ ఫార్మర్ లు , లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ పి డి సి ఎల్ అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థ కూడా ప్రధాన రహదారుల వెంబడి అదనపు లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరి బ్రిడ్జ్ పై నుండే విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా అవసరమైన ప్లాట్ ఫామ్ లు , సిబ్బంది , యంత్రాలు , ఇంధనం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. మంచిర్యాల జిల్లా వైపు నుండి కూడా నిమజ్జనానికి వాహనాలు గోదావరి బ్రిడ్జ్ వద్దకు రానున్న దృష్ట్యా ,తదనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా , వాడకం నిరోధించడానికి పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా సాధ్యమైనంత వరకు, గణపతి విగ్రహాల పరిమాణానికి తగినట్లుగా చిన్న వాహనాలనే రథాలుగా ఉపయోగించాలని కోరారు. మున్సిపల్ , పోలీస్ శాఖలచే ధృవీకరించబడి ప్రభుత్వ అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గోదావరి నది ప్రవాహ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఎవరూ నదిలోకి దిగవద్దని సూచించారు. రోడ్లపై తిరుగుతున్న ఆవులను , ఎద్దులను గోశాలలకు తరలించాలని ఆదేశించారు. గోశాల నిర్వహణకు ముందుకు వస్తే స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎ సి పి రమేష్ మాట్లాడుతూ, డి జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిమజ్జనం విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని రెండు షిఫ్ట్ లలో సర్దుబాటు చేసి , కార్యక్రమం ముగిసేనతవరకు అంతరాయం లేకుండా కొనసాగేలా చూడాలని ఆయా సంస్థల అధికారులను కోరారు. మండప నిర్వాహకులు తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బాల రాజ్ కుమార్ , కొలిపాక సుజాత , పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ , ముస్తఫా ,ఎ సి పి ( ట్రాఫిక్ ) నర్సింహులు , వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి , టూ టౌన్ సి ఐ ప్రసాద రావు , ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్ , తహశీల్దార్ కుమార స్వామి , సింగరేణి ఎస్ ఇ చంద్ర శేఖర్ , డిప్యూటీ ఎస్ ఇ జే, శ్రీనివాస్ , వసంత కుమార్ , ఎన్టిపిసి అధికారి సూర్యనారాయణ , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు , శుక్లా , వంశీ కృష్ణ , డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్ , ఎన్ పి డి సి ఎల్ హరీష్ ఎ ఇ ఫైర్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు అయోధ్య రవి ,వెంకన్న , భజరంగ్ దళ్ ప్రతినిధి సంపత్ యాదవ్ , ఉత్సవ కమిటీ ప్రతినధి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## 5రోజుల్లో 10 లక్షల మందికి ఆహారాన్ని అందించాం: అక్షయపాత్ర



నార్పల, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఆమరావతి: గత ఐదు రోజులుగా సుమారు 10 లక్షల మంది వరద బాధితులకు ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా .. దానిని బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## అట్టహాసంగా ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు

### డైరెక్టర్ కె.ఎల్. ఎన్ చార్య




హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ప్రతిభ జూనియర్ కళాశాల ఐఐటీ నీట్ అకాడమీ,జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు భీమారం లోని జగతి గార్డెన్స్ లో ఫ్రెషర్స్ డే వేడుకలతో స్వాగతం పలికారని ప్రతిభ నియర్ కళాశాల డైరెక్టర్ కె.ఎల్.ఎన్ చార్య శుక్రవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కె.ఎల్. ఎన్ చార్య మాట్లాడుతూ. విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యాబోధన అందిస్తున్నామని అందుకు కళాశాల ఆధ్యాపకుల సహకారంతో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు మా కళాశాలపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కళాశాలలో విద్యార్థులు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.అనంతరం ఇంటర్మీడియట్ లో అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంచే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, తిరుపతి, శ్రావణ్ రావు, అధ్యాపకులు,తల్లిదండ్రులు,విద్యార్థులు,సిబ్బంది,పాల్గొన్నారు.

## మరిన్ని నిధులు కేటాయించి బస్తీ దవాఖానాను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ...



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ గారిని కలిసి వెన్నెలగడ్డ లోని బస్తీ దవాఖానా లో నెలకొని ఉన్న సమస్యలను విన్నవి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే ప్రాంతాలలో బస్తీ దవాఖానాల అభివృద్ధి కోసం త్వరలోనే ప్రత్యేక నిధులు కేటాయించి బస్తీ దవాఖానాలను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ సమావేశంలో పిహెచ్ సి డాక్టర్లు స్వర్ణలత, మాధవి, విజయ లలిత, అమృత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ ని వాడుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం అని విద్యార్థులకు తెలియజేసిన శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వినాయకుడి విగ్రహం అలంకరణ కోసం ఉపయోగించే కలర్స్ లో ఎక్కువ మొత్తంలో మెర్క్యూరీ, లెడ్ ఉంటుంది. ఇవి నరాల వ్యవస్థపై, పిల్లలు, గర్భిణీ స్త్రీలపై చాలా దుష్ప్రభావం చూపిస్తాయి. కాబట్టి కలర్ ఫుల్ గణేష్ కి బదులు.. మట్టి గణపతిని తీసుకురావడం మంచిది.కలర్ ఫుల్ వినాయకుడి విగ్రహాన్ని నీటిలో నిమజ్జనం చేయాలని ప్రయత్నించినప్పుడు... చర్మంపై అలర్జీలు, ర్యాషెస్ కి కారణమవుతాయి. కాబట్టి మనమెందుకు ఇన్ని అనర్థాలు చేయాలి. మట్టి విగ్రహాలు తెచ్చుకుంటే.. ఎలాంటి హాని జరగదు. కలర్ గణేష్ వల్ల శరీరంలోని మరో భాగమైన కళ్లకు హాని కలుగుతుంది. కలుషితమైన నీళ్లు.. కళ్లలోకి వెళ్లడం వల్ల.. మంటగా అనిపించడం, కళ్లలో ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి మట్టి గణపతికే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల.. మన, మన కుటుంబంతో పాటు, అందరూ ఆరోగ్యంగా ఉంటారు. వాతావరణం కూడా స్వచ్ఛంగా ఉంటుంది. విగ్రహాలు మనుషుల జీవితంపై, వాతావరణంపై ఎలాంటి దుష్ప్రభావం చూపించవు. ఇవి కాస్త డల్లుగా కనిపించినా.. ఎట్రాక్ట్ చేయకపోయినా

## గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీకి ఇళ్ల స్థలాలివ్వాలి ముఖ్యమంత్రికి సొసైటీ సమావేశం విజ్ఞప్తి




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ :జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందుకు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ (జీజేహెచ్ఎస్) ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలో తమ సొసైటీకి కూడా ఇళ్ల స్థలాలపై సీఎం ప్రకటన చేయాలని, ప్రభుత్వ స్థలం కేటాయిస్తూ వెంటనే జీవో జారీ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇళ్ల స్థలాల సమస్యపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జర్నలిస్టులకు మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు, అధికారలోకి వచ్చిన తర్వాత తాము ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరామని, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తమ సొసైటీలో



ఉన్న దాదాపు 1300 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితర మంత్రులను, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిసి విన్నవించామన్నారు. సీఎం పలు సందర్భాల్లో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో సానుకూలంగా ఉన్నట్లు చెప్పారని అన్నారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీకి కూడా రేవంత్‌రెడ్డి ఇంటి స్థలం ఇస్తారన్న సంపూర్ణ విశ్వాసం ఉందని మామిడి సోమయ్య ధీమా వ్యక్తంచేశారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్న నేపథ్యంలో తమకూ ఇచ్చేలా ప్రకటన చేయాలని ఆయన సీఎంను కోరారు. అలాగే ప్రకటనతోపాటు నిర్ణీత సమయంలో ఇంటి స్థలం ఇచ్చేలా ప్రకటన చేయాలని సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించగా సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, గజ్జల వీరేశం, భాస్కర్ రెడ్డి, మహిళా సభ్యులు నాగవాణి, శాంతి తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక అతిథులుగా హాజరైన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యతో పాటు అన్ని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం చేసి చూపించాలని, లేదంటే గత ప్రభుత్వంలో మాదిరిగా జర్నలిస్టుల్లో వ్యతిరేకత వస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ చేస్తున్న పోరాటానికి తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తాయని అన్నారు.

## ఆచార్య మధు బాబుకు
# యుడోక్సియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని పెదకాకాని గ్రామంలో ఉన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉద్యాపకుడు మధు బాబుకు కు యుడోక్సియా అమెరికా, భారత్ సంయుక్త గా నిర్వహిస్తున్నప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఎకనామిక్స్ విభాగధిపతి ఆచార్య కడిమి మధుబాబుకు స్థానం లభించింది. ఈ మేరకు యుడోక్సియా సంస్థ నుండి ప్రశంసా పత్రం ఆయనకు అందింది.యుడోక్సియా సంబంధిత రంగాలకు వారి అసాధారణమైన సహకారానికి అత్యుత్తమ వ్యక్తులను గుర్తిస్తుంది. తన లైఫ్టైమ్ ఫెలో మెంబర్షిప్ మరియు ఇంటర్నేషనల్ రాయల్ గోల్డెన్ అవార్డ్ ద్వారా, యుడోక్సియా వారి నైపుణ్యం ఉన్న రంగాలలో గణనీయమైన ప్రభావం చూపిన వారిని సత్కరిస్తుంది.ఆచార్య మధుబాబు బోధన, పరిశోధన తదితరంశాలలో చూపిన గణనీయమైన ప్రగతిని గుర్తించి, ఆయనకు బెస్ట్ టీచర్ అవార్డు ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆచార్య మధుబాబును వర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## ఉత్తమ పాఠశాల అవార్డు గ్రహీత నాగిరెడ్డిగూడెం
## బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బ్రాహ్మణేశ్వరమ్మ



చింతలపూడి సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం ఉత్తమ గురుకుల పాఠశాల అవార్డు :. 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలకు 83 మంది బాలికల హాజరు కాగా 80 మంది ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణిలో ముగ్గురు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినారు. వీరిలో 42 మంది 500 పైగా మార్కులు సాధించినారు. తమ విద్యార్థులలో పదిమంది లో నూజివీడు, శ్రీకాకుళంలో సీట్లు సాధించినారు. ఉత్తమ పాఠశాల అవార్డు గ్రహీత నాగిరెడ్డిగూడెం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మండలి బ్రాహ్మణేశ్వరమ్మ తాము చేస్తున్న కృషికి ప్రభుత్వం గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం అధ్యక్షత వహించగా, అవార్డుల ప్రధానోత్సవం లో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఏలూరు ఎమ్మెల్యే చంటి, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ గారు, జెసి పి.ధాత్రి రెడ్డి చేతుల మీదగా 2024 ఉత్తమ విద్యాలయ అవార్డును అందుకున్నారు.ఈ విజయానికి కారణం ఉపాధ్యాయులందరి కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థులు అంకితభావం అని తెలియజేసినారు.

## గణేష్, మీలాద్ ఉన్ నబీ
## ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి..!!

-అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మొద్దు,

ఐక్యమత్యంతో ఉంటేనే శాంతి వాతావరణం..!!

-వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి ఐపీఎస్..!!




వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ భవన్లో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో రాబోయే పండుగలు మీలాద్ ఉన్ నబీ మరియు గణేష్ ఉత్సవాలను దృష్ట్యా పలు శాఖల అధికారులు మరియు వివిధ కమిటీ సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన శాంతి సమావేశం లో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ వచ్చే మీలాద్ ఉన్ నబీ మరియు వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని, మీలాద్ ఉన్ నబీ , గణేశ్ చవితి, నిమజ్జన ఉత్సవాలలో కొందరు ఆకతాయిలు సృష్టించే వదంతులను, అసత్య ప్రచారాలను నమ్మొద్దన్నారు, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీస్ అధికారులను సంప్రదించాలని, వికారాబాద్ అంటేనే మతసామరస్యతను చాటుతుందని, దానిని అందరు కాపాడుకోవాలన్నారు. మండపాల వద్ద డీజే, సౌండ్ లతో ఇతరులను ఇబ్బందులు పెట్టరాదన్నారు. నిమజ్జనం రోజున వినాయకులను వరస క్రమం లో పెట్టి ట్రాఫిక్ జామ్ లు కాకుండా చూడాలని, వినాయక ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క వినాయకుని మండపం దగ్గర,మీలాద్ ఉన్ నబీ ర్యాలీ లలో వాలంటీర్ల పెట్టుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని, ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసు అధికారులకు సులువుగా ఉంటుందని తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , వికారాబాద్ మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేశ్ , వివిధ కమిటీ ల సభ్యులు మాధవ రెడ్డి, తాశ్వర్ అలీ , వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు ,కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ,వికారాబాద్ పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మీలాద్ ఉన్ నబీ నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అధికార యంత్రాంగం తో
# తొలగిస్తున్న చొక్కా కుల బంద
### రైతులు గ్రామస్తులు సందడేలిసందడి




ఆమదాలవలస సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మున్సిపాలిటీ శ్రీకాకుళం రూరల్ మండలం చింతా డ రెవెన్యూ పరిది లో ఉన్న ఆరో వార్డు సప్త పురాలు కె. మన్నయ్య పేట గ్రామంలో 290 సర్వే నెంబరు ప్రభుత్వం స్థలం అయినటి వంటి చొక్కా కుల బంధ ఐదు ఎకరాల అరవై సెంట్లు ఆక్రమణ గురైంది. రైతులకు గ్రామస్తులు ఫిర్యాదు పేపర్లో కథనాల మేరకు. జిల్లా సంబంధిత శాఖ అధికారుల ఆదేశాల మేరకు పాలకుల చొరవతో మున్సిపల్ అధికార యంత్రాంగం తో చొక్కా కుల బంధను తొలగించడం జరుగుతుంది . రైతులతో పాటు గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తొలగించిన జెసిబి వెంట టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ హెచ్.వి. సత్యనారాయణ, వీఆర్వో కె.చంద్ర రావు, వి ఆర్ ఎ గణేష్, ప్లానింగ్ సెక్రెటరీలు చైతన్య, నవీన్, రవి మరియు ప్రసాద్ నాయుడు ఉన్నారు.



## ప్లాస్టర్ ఆఫ్ పారిష్ రసాయనాలతో జీవరాశులకు ముప్పు
### ఒకే ఊరు.. ఒకే విగ్రహం..




బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : విగ్రహాల తయారీలో వాడే ప్లాస్టర్ ఆఫ్ పారిష్ రసాయనాలతో జీవరాశులకు ముప్పు వాటిల్లుతుందని బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యారావు పేర్కొన్నారు. శనివారం వినాయక చవితి ఉత్సవాలలో అందరూ మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయచవితిని పురష్కరించుకుని శుక్రవారం ఓ.వి.పేట గ్రామంలో మట్టి విగ్రహాలను ఆయన ప్రజలకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఒకే గ్రామం.. ఒకే విగ్రహం అనే నినాదం చేసారు.గ్రామం లో అందరూ ఐక్యమత్యం తో ఉండాలని తెలియజేసారు.అలాగే వ్యర్థ రసాయనాలతో కలిసిన విగ్రహాలు నిమజ్జనం చేస్తే నీటివనరులు కలుషితం ఆయి జీవరాసులుకు హాని కలుగుతుంది అని తెలియచేసారు. తద్వారా ప్రజారోగ్యం, పశుపోషణకు హానికలుగుతుందన్నారు. పర్యావరణం పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, పెద్దలు, మహిళలు,విద్యార్దులు, సచివాలయం సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బొబ్బిలిపేటలో మట్టి వినాయకులు పంపిణి



సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : అమ్మ దేవస్థానం చీమలవలస చైర్మన్ సనపల శ్రావణ్ కుమార్ హార్దిక సాయంతో సీతారామ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చింతాడ అప్పారావు ఆధ్వర్యంలో బొబ్బిలి పేట గ్రామంలో మట్టి వినాయకులను ఇంటింటికి పంపిణీ చేశారు ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి గణపతి నే పూజించాలని సూచించారు అమ్మ దేవస్థానం వారు ఈ సంవత్సరం 20వేల మట్టి గణపతి ప్రతిమలను చుట్టుపక్కల గ్రామాలకు పంపిణీ చేశారని చెప్పారు.

## తల్లి బిడ్డల ఆరోగ్య రక్షణే లక్ష్యం
## ఐసిడిఎస్ మర్పల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ప్రవీణ



సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పోషక లోపాలను నివారించి తల్లి బిడ్డల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఐసిడిఎస్ మర్పల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ప్రవీణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం కోట్ పల్లిలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. పోషకాహారం పై ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. బరువు తక్కువ పిల్లలు, పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించి ఆకలి పరీక్షలు చేపట్టారు. మన చుట్టూ పరిసరాల్లో లభించే పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల్లో పుష్టికరమైన పోషకాలు ఉంటాయని ఆమె వివరించారు. నెల నెల పిల్లల బరువు ఎత్తు కొలతలు చేయించాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్ సూపర్వైజర్ ధనలక్ష్మి, ఫార్మలాజిస్ట్ రాజేశ్వర్,ఏఎన్ఎం అపర్ణ, ఆశా కార్యకర్తలు బాలింతలు, గర్భిణీ మహిళలు పాల్గొన్నారు.



## రామడుగులో వానరాల బీభత్సం...
### ఇంట్లో గడియ పెట్టుకొని హంగామా..



రామడుగు, సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : వానరాల బీభత్సానికి ఇంట్లో చొరబడి గడియ పెట్టుకొని హంగామా చేసిన ఘటనరామడుగు మండల కేంద్రంలో చోటు చేసుకుంది .వివరాలలోకి వెళితేరామడుగు మండల కేంద్రంలో శుక్రవారం దిశపాత్రికేయులు తోట కృష్ణ ఇంట్లో వానరాలు చొరబడి తలుపులు వేసి గడియ పెట్టుకున్నాయి.. ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరగా పడేసి తినేశాయి.. తలుపులు తీసే పరిస్థితి లేక గ్రైండింగ్ కటింగ్ మిషన్తో కోసి ఇంటి యజమాని కృష్ణ లోపలికి ప్రవేశించి అరటి పండ్లను వానరాలకు ఇచ్చి అనంతరం గట్టిగా తీసేశారు.. మండల కేంద్రంలో ప్రతిరోజుఏదో ఒకచోట నానా హంగామా సృష్టిస్తున్నాయి.. దీంతో కోతుల నుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు..

## ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ
## కోర్సులలో మిగులు సీట్ల భర్తీకి ప్రవేశం.

-ప్రిన్సిపల్ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

-కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు 5-9-2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : పదవ తరగతి / ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు ఈ అవకాశం కలదు అయితే కొన్ని కోర్సులకు మాత్రమే ఎనిమిదో తరగతి ఉత్తరం అయిన విద్యార్థులు అర్హులని ఆ వివరాలన్నీ వెబ్సైట్లోని పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. 1-08-2024నాటికి 14 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులకు అర్హులు అయితే ఏ వయసు వారైనా దరఖాస్తులకు అర్హులేనన్నారు. వర్జినల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి వెబ్సైట్లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఐ.టి.ఎ లలో ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు 11- 9 -2024 నుండి 20-09- 2024 ఉదయం 11 గంటల వరకు ప్రతిరోజు ఐటిఐ ని సంప్రదించవలసిందిగా తెలిపారు. మధ్యాహ్నం నిర్దిష్టమైన వారికి కౌన్సిలింగ్ చేయబడునని అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. పైన నిర్దేశించిన పద్ధతిన ప్రతిరోజు 11-9-2024 నుండి 20-9-2024 వరకు జరుగునని, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మిగతా వివరాలకు 9177472488, 8555865421 , 9177954208 సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలలో తెలిపారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో గణపతి హెూమం

చొప్పదండి,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం నుండి ప్రతిరోజు గణపతి హెూమం అభిషేకము వేద పండితుల చే నిర్వహించబడును పాల్గొనే దంపతులు ఉదయం 6:00 కు ముందే ఆలయానికి చేరుకోవాలి ఉదయం ఎనిమిది గంటలకు గణపతి హెూమం అభిషేకము పూర్తి అవుతుంది.అనంతరము తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది దంపతులకు మాత్రమే ఈ అవకాశము పాల్గొనాలనే దంపతులు ఆలయ నిర్వాహకులను సంప్రదించవలసిందిగా వారు కోరారు.

## ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలకు సత్కారం




నార్పల సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : మండలం పరిధిలోని సిద్ధరాచర్ల పంచాయతీలో విధులను నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలకు సర్పంచ్ సాకే రామాంజనేయులు శుక్రవారం శాలువాతో, జ్ఞాపిక అందించి సత్కరించారు. అంతేకాకుండా దుర్గం గ్రామానికి చెందిన సాకే సంతోష్ ఆర్చరీ (విలువిద్య)లో రాణిస్తున్న సాకే సంతోష్ ను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఇందిరా ను కూడా ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కుళ్లాయప్ప, నాగార్జున రెడ్డి, గోపాల్ నాయుడు, సురేఖ, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### మోటివేటర్ నార్ల పూరి రాజు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : విద్యార్థులందరూ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మోటివేటర్ నార్లపురి రాజు శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధి ఒకటవ డివిజన్ లోని తులసి గార్డెన్లో ఎస్.ఆర్.ఎం ఐఐటీ నీట్ అకాడమీ,జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలతో స్వాగతం పలికారని ప్రిన్సిపాల్ సోమేశ్వర్ శుక్రవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటివేషన్ స్పీకర్ నార్లపూరి రాజు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ.... విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ సోమేశ్వర్ మాట్లాడుతూ.... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం ఇంటర్మీడియట్ లో అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంచే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఎం జూనియర్ కళాశాల డైరెక్టర్లు శ్రీనివాస రావు, రాజేంద్రప్రసాద్, విజయ్ కుమార్, రవికుమార్, కుమారస్వామి అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో
## ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ.



పొన్నూరు సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో మట్టి వినాయక ప్రతిమలు ఉచిత పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు కార్యదర్శి డాక్టర్ రవి రాకేష్ దేవ్, ఎన్ బాలకృష్ణ లు రోటరీ సభ్యుల సహకారంతో సుమారు 1000 మట్టి వినాయక ప్రతిమలు, పత్రి పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా రంగులు లేని నీటిలో కరిగే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా ఆరోగ్యం ,వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చునన్నారు. విషపూరితమైన రంగులు పాస్ట్ ఆఫ్ ప్యారిస్లను వాడటం వల్ల పర్యావరణం కలుషితం అవటంతో పాటు ప్రజల ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఉపయోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో శివరామకృష్ణ ,రాజేంద్రచౌదరి ,కుద్దూస్ ,రామారావు డాక్టర్ రవిరాకేష్ ,రాధాకృష్ణ,రామచంద్రరావు, కారుమూరి శ్రీనివాస్, వెంకట్రావు మురళి,వీరయ్య బండారుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం గ్రామసభ...
### హాజరై..మద్దతు తెలిపిన అన్ని కుల సంఘాల ప్రజలు



రామడుగు,సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణం కోసం గ్రామ సభ జరిగింది.గత కొద్ది రోజుల క్రితం గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు నేచర్ యూత్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా కలిసి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకట్రాంరెడ్డిలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఎంపీఓ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ఎంపీ ఓ శ్రావణ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల నుండి ఆలయ నిర్మాణం కోసం సంతకాల సేకరణ చేపట్టారు.హాజరైన 117 మంది ప్రజలు సంతకాలు చేశారు.. అనంతరం ఎంపీ ఓ శ్రావణ్ మాట్లాడుతూ హనుమాన్ ఆలయ గుడి నిర్మాణం కోసం ప్రజలు తమ మద్దతు తెలిపేవారు చేతులు లేపాలని సూచించడంతో హాజరైన ప్రజలందరూ చేతులెత్తి తమ మద్దతును ప్రకటించారు.గుడి నిర్మాణం వద్దని ఒక్కరు కూడా మద్దతు ఇవ్వలేదు.దీంతో కొద్దిసేపు ఎంపీఓ కు గ్రామస్తులకు గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి లకు వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడున్న పోలీసులు వారించి శాంతింప చేశారు.ఈ కార్యక్రమంలోచొప్పదండి సిఐ అశోక్ రామడుగు చొప్పదండి ఎస్ఐలు శేఖర్ గొల్లపల్లి అనూష పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నేచర్ యూత్ క్లబ్ సభ్యులు గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన
## వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి
### దారూర్ సిఐ భీమ్ కుమార్



కోటపల్లి సెప్టెంబర్ 06 జనం రిపోర్టర్ : గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దారూర్ సీఐ భీమ్ కుమార్ అన్నారు. శుక్రవారం కోటపల్లి మండలం డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో వినాయక ఉత్సవాల సందర్భంగా ఎస్సై స్రవంతి ఆధ్వర్యంలో ఆయన హిందూ, ముస్లిం మత పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మీరందరూ పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద ఒకరిద్దరు కచ్చితంగా ఉండాలని, మండపాల వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ వైర్లు తేలి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు పర్మిషన్ లేదని, ఎవరైతే మండపాలను ఏర్పాటు చేస్తారో వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నిమర్జనం చేయడంలో ఎక్కువ రాత్రి కాకుండా త్వరగా తీసి తొందరగా ముగించేటట్లు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com